జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 24 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 108 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 18:14:37 వరకు నక్షత్రంచిత్ర - 13:59:43 వరకు కరణంతైతిల - 05:24:40 వరకు, గర - 18:14:37 వరకు పక్షంశుక్ల యోగంపరిఘ - 10:22:25 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఘనంగా పద్మపురస్కారాల ప్రదానం

**పద్మభూషణ్ అందుకున్న నటుడు మమ్ముట్టి**
**పద్మశ్రీలు అందుకున్న మురళీమోహన్, రాజేంద్రప్రసాద్**
**కార్యక్రమంలో ప్రధాని మోడీ తదితరుల హాజరు**

న్యూఢిల్లీ,జూన్23(ప్రజాజ్యోతి): రాష్ట్రపతి భవన్‌లో రెండో విడత పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 65 మంది ప్రముఖులకు పద్మ అవార్డులు అందజేశారు. ఈ విడతలో మొత్తం 2 పద్మ

మిగతా1 2లో..

## బాసర సరస్వతీ ఆలయంలో చోరీ

**కాళీమాత ఆలయంలో వెండి కిరీటం చోరీ**
**సిసి కెమెరాలపై బట్టలు కప్పి చోరీకి పాల్పడ్డట్లు గుర్తింపు**
**సమాచారం అందుకుని పరిశీలించిన ఎస్పీ**

నిర్మల్,జూన్23(ప్రజాజ్యోతి): బాసరలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో భారీ చోరీ జరిగింది. మొదటి అంతస్తులోని మహంకాళి అమ్మవారి ఆలయంలో తలుపు తాళాలు దొంగలు పగలకొట్టి అమ్మవారి వెండి కిరీటంతోపాటు హుండీని దొంగిలించారు. మంగళవారం తెల్లవారుజామున అమ్మవారికి

మిగతా 2లో..

# చర్చలు ఫలప్రదం

## హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2కు గ్రీన్ సిగ్నల్

## కేంద్రమంత్రులతో సీఎం రేవంత్ చర్చలు ఫలప్రదం

- ఖట్టర్ నివాసంలో కిషన్ రెడ్డితో కలసి భేటీ
- హైదరాబాద్ మెట్రోపై చర్చల్లో కీలక పురోగతి
- రేవంత్ కోరారు.. కేంద్రమంత్రులను కలిసాం
- ఎక్స్ వేదికగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్ మెట్రో రైలు స్వాధీనం, విస్తరణపై కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి జరిపిన చర్చలు ఫలప్రదమయ్యాయి. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదయం ఖట్టర్ నివాసంలో ఈ అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ఫేజ్- I వాల్యుయేషన్, ఫేజ్- I స్వాధీనానికి అవసరమైన రుణ సేకరణ, మెట్రో ఫేజ్-II విస్తరణకు సంబంధించిన అంశాలను అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్‌ను నియమించాలని కేంద్రమంత్రులు, సీఎం ఏకాభిప్రాయానికి వచ్చారు. కన్సల్టెంట్‌గా ఎస్బీఐ క్యాప్స్‌ను ఎంపిక చేశారు.**



న్యూఢిల్లీ,జూన్23(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టు భవిష్యత్తుకు సంబంధించి అత్యంత కీలకమైన అడుగు పడింది. ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్రమంత్రులతో జరిపిన వరుస సమావేశాలు విజయవంతమయ్యాయి. మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం, అలాగే ఫేజ్-2 విస్తరణ పనుల్లో ఉన్న అన్ని ప్రధాన ఆటంకాలు ఈ చర్చలతో తొలగిపోయాయి. మంగళవారం ఉదయం కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు ఉన్నతస్థాయి సంయుక్త సమావేశం జరిగింది. ఈ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్రమంత్రులు మనోహర్ లాల్ ఖట్టర్, అశ్విని వైష్ణవ్, జి. కిషన్‌రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. మెట్రో విస్తరణ, నిధుల సమీకరణ, కేంద్ర-రాష్ట్ర ఉమ్మడి భాగస్వామ్యంపై ఈ సమావేశంలో అందరూ ఒక ఏకాభిప్రాయానికి వచ్చారు. మెట్రో ప్రాజెక్టును ఆర్థికంగా, సాంకేతికంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతిష్ఠాత్మక ఆర్థిక సలహా సంస్థను కన్సల్టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ ప్రధాన అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక మిగతా 12లో..

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

### గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంపై తుమ్మల విజ్ఞప్తి

న్యూఢిల్లీ,జూన్23(ప్రజాజ్యోతి): కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిని తెలంగాణ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మిగతా 12లో..



## ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..

- దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలి
- తెలంగాణకు తక్షణమే డీఏపీ, యూరియా సరఫరా చేయాలి
- పప్పుధాన్యాలు, నూనెగింజలపై 25 శాతం పరిమితి ఎత్తివేయాలి
- మొక్కజొన్న, జొన్నలను కేంద్రం ఎంఎస్‌పిపై కొనుగోలు చేయాలి
- తెలంగాణ రైతాంగ ప్రయోజనాల కోసం కేంద్రానికి వినతులు
- కేంద్ర మంత్రులను కలిసిన తుమ్మల, ఉత్తమ్ కుమార్ రెడ్డి



న్యూఢిల్లీ,జూన్23(ప్రజాజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని బృందం మంగళవారం న్యూఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, రైతాంగ ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన మంత్రులు మిగతా 12లో..

## నీట్‌తో విద్యార్థుల్లో గందరగోళం

- హిందీ మనకు అసవరం లేదు
- తమిళం, ఇంగ్లీస్ సరిపోతుంది
- కుటుంబ పార్టీలకు తాము వ్యతిరేకం
- ప్రజలంతా తమ కుటుంబమనే భావనతో పాలన
- ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఇక్కడికి వచ్చా
- ప్రజల సంపూర్ణ మద్దతుతో అధికారం చేపట్టాం
- కరూర్ తొక్కిసలాట ఘటన మరచిపోలేని విషాదం
- అసెంబ్లీలో సిఎం విజయ్ కీలక ప్రసంగం



చెన్నై,జూన్23(ప్రజాజ్యోతి): తమిళనాడు విద్యార్థుల్లో నీట్ అసమానతల్ని సృష్టిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అన్నారు. అసమానతలకు కారణమైన నీట్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి విజయ్ మంగళవారం కీలక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా హిందీ వివాదం, నీట్, కరూర్ తొక్కిసలాట మిగతా 2లో..

## రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో విత్తన మేళా

- ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన మంత్రులు
- విత్తనాలు, ఎరువుల సద్వినయోగం చేసుకోవాలని సూచన
- పలు జిల్లాల నుంచి పాల్గొన్న ఎమ్మెల్యేలు




హైదరాబాద్,జూన్23(ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో విత్తన మేళాల ప్రారంభం అయ్యింది. రైతులకు నాణ్యమైన, ధ్రువీకరించిన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహిస్తున్న మిగతా 2లో..

## ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త

### ఉచిత బీమా పథకం ప్రారభించనున్న సీఎం

హైదరాబాద్,జూన్23(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఉద్యోగులు, పెన్షనర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఉచిత జీవిత బీమా పథకాన్ని గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ పథకం కింద అర్హులైన ఉద్యోగులు, పెన్షనర్లకు రూ. 1.20 కోట్ల వరకు ఉచిత జీవిత బీమా రక్షణ మిగతా 2లో..

## నిజామాబాద్ ఎక్సైజ్ అధికారి మల్లారెడ్డి అరెస్ట్



హైదరాబాద్,జూన్23(ప్రజాజ్యోతి): నిజామాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కొమ్మూరి మల్లారెడ్డిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసును ఏసీబీ నమోదు చేసింది. అనంతరం ఆయన్ను అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు పరిచింది. అక్రమాలకు పాల్పడి ఆస్తులు సంపాదించినట్లు మల్లారెడ్డిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం హైదరాబాద్‌లోని మచ్చబొల్లారం, నిజామాబాద్‌లోని ప్రగతినగర్‌లోని మల్లారెడ్డి నివాసాలతో పాటు ఆయన బంధువుల ఇళ్లలో ఏకకాలంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ తనిఖీల్లో మల్లారెడ్డికి చెందిన పలు ఆస్తులను గుర్తించారు. 4 ఇళ్లు, ఒక వాణిజ్య భవనం, 8 ఖాళీ ప్లాట్లు, 10.23 ఎకరాల మిగతా 2లో..

## ఇందిరమ్మ రాజ్యమంటూ పేదల ఇళ్ల కూల్చివేత

- పేదల ఇళ్లను లాక్కుంటున్న రెవెన్యూ మంత్రి
- ఖమ్మం జర్నలిస్టులు ఏం పాపం చేశారు.. వారికి ఇళ్లేవి?
- ఖమ్మం పర్యటనలో మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు
- కుంభకోణాల గనిగా సింగరేణి మారిపోయింది
- ప్రభుత్వ విధానాలతో సింగరేణి పూర్తిగా నిర్వీర్యం
- మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు



ఖమ్మం,జూన్23(ప్రజాజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ ఇందిరమ్మ రాజ్యమంటూనే పేదల ఇళ్లు కూలగొడుతోందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వమైనా పేదలకు అండగా నిలిచి వాళ్లకు గూడు కట్టిస్తుందని తెలిపారు. రెవెన్యూ మంత్రి హయాంలో పేదల ఇళ్లు లాక్కోవడం దుర్మార్గమని పేర్కొన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కలెక్టర్‌తో మాట్లాడి పేదల గూడు లాక్కుంటే ఊరుకోమని చెప్పామని అన్నారు. ఎవరి స్థలాలు అయితే లాక్కున్నారో.. వారికి వెంటనే స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టివ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు తక్షణమే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఖమ్మంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోతే తానే పోరాడుతానని స్పష్టం చేశారు. మిగతా 2లో..




## బాసర ఆలయంలో చోరీ

**– మహాకాళి ఆలయ తాళాలు పగలగొట్టి వెండి కిరీటం ఇతర ఆభరణాలు చోరీ**

**– దర్యాప్తు చేస్తున్న పోలీసులు**




**బాసర జూన్ 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం బాసర అమ్మ వారి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు భారీ చోరీకి పాల్పడ్డారు. ఆలయ పరిధిలోని మహాకాళి ఆలయ తాళాలు పగలగొట్టి అమ్మవారి వెండి కిరీటం ఇతర ఆభరణాలు దోచుకెళ్లరు. తెల్లవారు జామున మహాకాళి అమ్మవారి అభిషేక సేవకు వెళ్లిన అర్చకులు అమ్మవారి ఆలయ తాళాలు పగలగొట్టిన దృశ్యాలు చూసి ఆలయ ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఆలయ ఉన్నతాధికారులు పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. హుండీని ఎత్తుకెళ్ళి తాళాలు పగలగిట్టి డబ్బులు తీసుకొని హుండీని వ్యాస మందిరం వద్ద వదిలిపోయారు. క్లూస్ టీం వివరాలను సేకరిస్తున్నారు. మహాకాళి ఆలయానికి భక్తుల దర్శనాలకు అనుమతి ఇవ్వడం లేదు. సిసి కెమెరాలకు బట్ట కప్పి చోరికి పాల్పడినట్లు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మహాకాళి ఆలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, సబ్ కలెక్టర్




**బాసర జూన్ 23(ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఉప ఆలయమైన మహాకాళి ఆలయాన్ని మంగళవారం ఉదయం ఎమ్మెల్యే రామారావు పటేల్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ శర్మ, ఇతర అధికారులు పరిశీలించారు. చోరీ కేసు జరిగిన తీరును ఆలయ ఈవో అంజనీదేవి వారికి వివరించారు. మహాకాళి ఆలయ పరిసరాలలోని సీసీ కెమెరాలకు బట్ట కప్పి మరి చోరీకి పాల్పడ్డారు దుండగులు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే రామారావు పటేల్ ఈవోకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి, సర్పంచ్ వెంకటేశ్ గౌడ్, తహసీల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దొంగలు వాళ్లిద్దరే

**– సీసీ పుటేజీతో గుట్టురట్టు – రంగంలోకి క్లూస్ టీం**

**– బాసర ఆలయంలో చోరీ కలకలం**



**బాసర జూన్ 23(ప్రజా జ్యోతి) :** బాసర అమ్మవారి ఆలయంలో వరుస చోరీ కలకలం రేపుతోంది.రెండు సంవత్సరాల కాలంలో రెండు మార్లు ఆలయంలో చోరీ జరిగింది. మంగళవారం మహాకాళి ఆలయంలో అమ్మవారికి చెందిన కిలో 200 గ్రాముల వెండి, హుండీలోని నగదును గుర్తు తెలియని దుండగులు దోచుకెళ్ళారు.

**చోరీ ఘటనలో ఇద్దరు :** మహంకాళి ఆలయ చోరీ ఘటన లో ఇద్దరు వ్యక్తులు సీసీ కెమెరాకు చిక్కారు. పోలీసులు క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్ తో క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు.

**కానరాని భద్రత చర్యలు :** ఆలయ ప్రధాన ద్వారం వద్ద భద్రతా చర్యలు కానరావడం లేదు. భక్తులను తనిఖీ చేసేందుకు డోర్ ఫ్రేమ్స్, మేటల్ డిటెక్టర్లు లేవు. దీంతో భక్తులను తనిఖీ చే యకుండానే లోపలికి అను మతిస్తున్నారు. చోరీ ఘటన చోటు చేసుకున్న ఆలయ అధికారులు అలసత్వం విడడం లేదు. ఇప్పటికైనా ఆలయ అధికారులు భక్తుల భద్రత, ఆలయానికి పటిష్టమైన భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు.

## మూడు రోజుల పాటు సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు



**మంచిర్యాల, 23, జూన్ (ప్రజాజ్యోతి) :** సీపీఐ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులను జూన్ 28 నుంచి 30 వరకు విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. మంచిర్యాలలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశం భీమనాదుని సుదర్శన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కలవేన శంకర్ మాట్లాడుతూ దేశ, ప్రపంచ ప్రస్తుత పరిస్థితులు, ఆర్థిక సంక్షోభాలు, రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై మూడు రోజులపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగే ఈ శిక్షణ తరగతులను పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు. ఈ శిక్షణ తరగతులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం కూనంనేని సాంబశివరావు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి తదితరులు హాజరై బోధనలు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, కలిందర్ అలీ ఖాన్, జోగుల మల్లయ్య, ఇప్పకాయల లింగయ్య, మిట్టపల్లి శ్రీనివాస్, లింగం రవి, దాగం మల్లేష్ పాల్గొన్నారు.

## నూతన డీఆర్వో మోతి రామ్‌కు టీఎన్జీవో ఆధ్వర్యంలో ఘన సన్మానం



**మంచిర్యాల, 23, జూన్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన మోతి రామ్‌ను టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మోతి రామ్ తనపై చూపిన అభిమానానికి టీఎన్జీవో నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమం, పరిపాలనా వ్యవస్థ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి బొడ్డు శ్రావణ్ కుమార్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉపాధ్యక్షుడు తిరుపతి రాంకుమార్, సంయుక్త కార్యదర్శి సునీత, మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడు నాగుల గోపాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు అజయ్, మోసిన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

**– ఆలయ పరిసరాల పరిశీలన – త్వరలోనే నిందితులను పట్టుకుంటాం జిల్లా ఎస్పీ**




**బాసర జూన్ 23(ప్రజా జ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఉపాలయం మహాకాళి అమ్మవారి ఆలయంలో అర్ధరాత్రి చోరీ చోటుచేసుకుంది. మహంకాళి ఆలయ గేటు పగలగొట్టి చోరీ పాల్పడ్డారు గుర్తు తెలియని దుండగులు. అమ్మవారి వెండి కిరీటం, హుండీ తలలను పగలగొట్టి నగదు కాజేసి హుండీని వ్యాస గుహ దగ్గర పడేసి పరారయ్యారు. ఉదయం జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల చోరీ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. సేకరించిన ప్రాథమిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజీల పరిశీలన తదితర అంశాల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ.. ఘటనకు సంబంధించిన ప్రతి కోణంలో దర్యాప్తు చేపట్టి, నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్ట్ చేయాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ఆలయ భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచాలని, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి దర్యాప్తును వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.కేసును ఛేదించేందుకు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, త్వరలోనే నిందితులను పట్టుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనీ దేవి, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు రవీందర్ నాయక్, సమ్మయ్య, ఎస్ఐలు ఇతర పోలీసు సిబ్బంది, దేవస్థాన అధికారులు పాల్గొన్నారు.

# దళిత హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి

**– దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) నాయకులు**



**మంచిర్యాల, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** దళితుల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) నాయకులు డిమాండ్ చేశారు.మంగళవారం డీహెచ్‌పీఎస్ మంచిర్యాల జిల్లా కౌన్సిల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యాలయంలో గునిగంటి నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల సంక్షేమంపై నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని విమర్శించారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను తక్షణమే విడుదల చేసి దళితుల అభివృద్ధికి వినియోగించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దళితులపై దాడులు, హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయని ఆరోపించారు. ముఖ్యంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితుల పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం హామీ అమలుపై ఇప్పటివరకు స్పష్టత లేదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నేపథ్యంలో ప్రైవేట్ రంగాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడుల విషయంలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను కఠినంగా అమలు చేసి, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే బ్యాక్‌లాగ్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని అన్నారు. సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యా హక్కు చట్టం (ఆర్‌టీఈ–2009) ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత సీట్లను పేద విద్యార్థులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులతో దళితవాడల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన అంబేద్కర్ అభయహస్తం రూ.12 లక్షల పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మామిడి గోపి, దేవి పోచన్నతో పాటు జిల్లా నాయకులు బొల్లం తిలక్ అంబేద్కర్, మారుపెల్లి రవి, భూపెల్లి శ్రీనివాస్, గజ్జల తిరుపతి, లింగంపల్లి భానుచందర్, పొనగంటి ఏసేపు, మాస్ రజిని, నక్క వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యునిగా పి.మాధవ నాయక్ నియామకం



**మంచిర్యాల, 23, జూన్ (ప్రజాజ్యోతి) :** భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి కోల్ ఇండియా మరియు సింగరేణి యాజమాన్యాలకు ఈ–మెయిల్ ద్వారా పి.మాధవ నాయక్‌ను నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ సభ్యునిగా నామినేట్ చేసినట్లు మంగళవారం అధికారికంగా తెలియజేశారు. ఈ నియామకానికి సంబంధించిన ఆదేశాలు తక్షణమే అమల్లోకి రానున్నట్లు తెలిపారు .ఈ సందర్భంగా పి. మాధవ నాయక్ మాట్లాడుతూ ,తనపై విశ్వాసం ఉంచి జాతీయ స్థాయి కమిటీలో ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశాన్ని కల్పించిన కొత్తకాపు లక్ష్మారెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తూ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తానని అన్నారు. అలాగే సింగరేణిలో భారతీయ మజ్దూర్ సంఘ్ సిద్ధాంతాలను మరింత బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిని కొనసాగిస్తానన్నారు. భారతీయ మజ్దూర్ సంఘ్‌లో నిస్వార్థంగా, క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఈ నియామకం మరోసారి నిరూపించిందన్నారు. కార్మిక సంక్షేమం, పరిశ్రమల ప్రగతి, దేశాభివృద్ధి అనే బీఎంఎస్ మూల సిద్ధాంతాలను ఆచరిస్తూ ప్రతి కార్యకర్త బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీఎస్ పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్టాండర్డైజేషన్ కమిటీ సభ్యులు), జీవీ కృష్ణారెడ్డి (కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ), ఏ. వెంకటేశ్వర్లు (కేంద్ర ఉపాధ్యక్షులు), బి. రామ్ సింగ్ (కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు), మొగిలిపాక రవి (కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు), కాసర్ల మోహన్ (కొత్తగూడెం ఏరియా కార్యదర్శి) పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం



**మంచిర్యాల, 23, జూన్ (ప్రజాజ్యోతి) :** వ్యవసాయ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీకేఎంయూ (బికెఎంయు) ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీకేఎంయూ జాతీయ సమితి సభ్యుడు అక్కెపల్లి బాపు, జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం లు మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రతి సంవత్సరం రూ.2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని కోరారు. వీఎల్‌ఈ/వీబీజీ విధానాలను రద్దు చేసి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలకు ప్రతి సంవత్సరం 200 రోజుల పని కల్పించి, రోజుకు రూ.700 వేతనం చెల్లించాలని, పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. అలాగే అర్హులైన వ్యవసాయ కార్మికులకు ప్రతి నెల రూ.6 వేల పింఛన్ అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, జిల్లా నాయకులు గుండా శంకర్, రత్నం రాజం తదితరులు పాల్గొన్నారు.


# సింగరేణి రిటైర్మెంట్ కార్మికులకు ప్రత్యేక పెన్షన్ ప్యాకేజీ అవసరము

**ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్‌కు సింగరేణి రిటైర్మెంట్ కార్మికుల వినతి**



**మంచిర్యాల, 23. జూన్ (ప్రజాజ్యోతి):** సింగరేణి రిటైర్మెంట్ ఉద్యోగులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా సమగ్ర పెన్షన్ ప్యాకేజీ కల్పించాలని సింగరేణి రిటైర్మెంట్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కోరారు . ఈ మేరకు మంగళవారం కొమురం భీం జిల్లా రెబ్బెన మండలంలోని గోలేటి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ అజ్మీర వీరన్నకు వినతిపత్రం అందజేశారు. అంతకుముందు బ్రాంచ్ మేనేజర్‌ను శాలువాతో ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బూడిది గోపాలకృష్ణ మాట్లాడుతూ, సింగరేణి కాలరీస్ కంపెనీలోని బొగ్గు గనుల్లో 30 నుంచి 40 సంవత్సరాల పాటు సుదీర్ఘంగా సేవలందించిన రిటైర్మెంట్ కార్మికులు ప్రస్తుతం కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ (సి.ఎం.పి.ఎఫ్) ద్వారా పెన్షన్ పొందుతున్నారని తెలిపారు. దశాబ్దాల తరబడి దేశాభివృద్ధికి, సంస్థ అభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిన కార్మికులకు ప్రత్యేక పెన్షన్ ప్యాకేజీ అవసరమని అన్నారు. కార్మికుల వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని జాతీయ బ్యాంకులు పెన్షనర్లకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని కోరారు. రిటైర్మెంట్ కార్మికులు బ్యాంకుల్లో ఖాతాలు నిర్వహించడం, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం వల్ల వారికి ప్రత్యేక సమగ్ర పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రిటైర్మెంట్ కార్మికులకు ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం, తక్కువ ప్రీమియంతో ఆరోగ్య బీమా పథకం, ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధిక వడ్డీ, బ్యాంకింగ్ సేవలపై సర్వీస్ ఛార్జీల మినహాయింపు, ఉచిత డెబిట్ కార్డులు, చెక్‌బుక్కులు, ఎస్ఎంఎస్ అలర్టులు, తక్కువ వడ్డీతో వ్యక్తిగత రుణాలు, వృద్ధులకు డోర్ స్టెప్ బ్యాంకింగ్ సేవలు, ప్రత్యేక హెల్ప్‌డెస్క్ సేవలు కల్పించాలని కోరారు. ఈ పథకాలు అమలులోకి వస్తే సింగరేణిలో పనిచేసిన దాదాపు 40 వేల నుంచి 60 వేల మంది రిటైర్మెంట్ కార్మికులకు ఉపయోగకరంగా ఉండటంతో పాటు వారికి ఆర్థిక భద్రత, భరోసా కలుగుతుందని తెలిపారు. దీనిపై స్పందించిన ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ అజ్మీర వీరన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. అలాగే రిటైర్మెంట్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు బ్యాంకులో ఖాతాలు ప్రారంభించాలని సూచించారు. బ్యాంకులో వివిధ రకాల రుణాలు, బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అదేవిధంగా 60 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పెన్షనర్లకు ఎలాంటి ప్రీమియం చెల్లించకుండా ఒక ఫోటో, ఆధార్ కార్డు సమర్పిస్తే రూ.30 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ ఐల రాజేశం, అధ్యక్షుడు బూడిది గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గుర్రపు గంగయ్య, ప్రధాన కార్యదర్శి పోటు బాబు, కోశాధికారి కే. యాదగిరి, సహాయ కార్యదర్శి ఎండి నియాజ్, మాటూరి నారాయణ, పత్యం రంగయ్య, ఎంపీ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మహంకాళి ఆలయంలో సంప్రోక్షణ పూజలు..



**బాసర జూన్ 23(ప్రజా జ్యోతి) :** బాసర పుణ్యక్షేత్రంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి అమ్మవారి ఉప ఆలయమైన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఇటీవల చోటుచేసుకున్న చోరీ ఘటన అనంతరం ఆలయ వైదిక సిబ్బంది, వేద పండితులు మంగళవారం సంప్రోక్షణ కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారి కిరీటం, హుండీని గుర్తుతెలియని దుండగులు పగులగొట్టి నగదు అపహరించిన నేపథ్యంలో ఆలయాన్ని గంగాజలంతో శుద్ధి చేసి సంప్రోక్షణ చేపట్టారు. అనంతరం ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్ ఆధ్వర్యంలో వేద పండితులు వేద మంత్రోచ్ఛారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి హారతులు ఇచ్చి, నైవేద్యం సమర్పించి భక్తుల శాంతి, క్షేమాల కోసం ప్రార్థనలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనీదేవి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలోని రైతు వేదికలలో విత్తన మేళ



**జన్నారం, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని నాలుగు రైతు వేదికలలో మంగళవారం రోజున వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్ ఆధ్వర్యంలో విత్తన మేళా కార్యక్రమం నిర్వహించారు.పొనకల్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను మార్కెట్ కమిటీ ఛైర్మెన్ దుర్గం లక్ష్మీ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందు నాయక్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్లు పండించి అధిక దిగుబడులు సాధించడంతో పాటు, బోనస్ పొందవచ్చు అని తెలిపారు. అంతేకాకుండా రైతులు పప్పు దినుసులు నూనె పంటలు సాగు చేసుకోవాలని, పంట మార్పిడి పాటిస్తే లాభాలు పొందవచ్చని అన్నారు.ఎరువులు అధికంగా వాడడం వలన భూసారం తగ్గుతుందని కావున నానో యూరియా, నానో డిఏపి వాడాలని సూచించారు. 8 రోజులపాటు నిర్వహించే విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో సయ్యద్ అక్రముల్లా,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ ఫసి ఉల్లా,వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలు దేశ సమైక్యతకు స్ఫూర్తి

**బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 23, జూన్ (ప్రజాజ్యోతి):** శ్యామ ప్రసాద్ ముఖర్జీ త్యాగాలు దేశ సమైక్యతకు స్ఫూర్తి అని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కొనియాడారు . భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా మంగళవారం మంచిర్యాల బీజేపీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. “ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా” అనే లక్ష్యంతో కాశ్మీర్ అంశంపై ఆయన పోరాటం సాగించారని అన్నారు. భారత ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేసిన శ్యామాప్రసాద్ ముఖర్జీ, కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి అంశంపై తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ మంత్రి పదవికి రాజీనామా చేసి జనసంఘ్‌ను స్థాపించారని తెలిపారు. అనంతరం కాశ్మీర్‌లో ప్రత్యేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని చేపట్టి నట్లు తెలిపారు. దేశ సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలను భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఆయన ఆశయాల సాధన దిశగా పార్టీ పనిచేస్తోందని వెంకటేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్, కార్పొరేటర్ నాగరాజు, రాష్ట్ర నాయకులు తుల ఆంజనేయులు, పెద్దపల్లి పురుషోత్తం, పట్టి వెంకటకృష్ణ, తోట మల్లికార్జున్, బొట్ల సత్యం, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పచ్చ స్వప్నరాణి, జోన్ అధ్యక్షులు అమెరిశెట్టి రాజ్‌కుమార్, నాయకులు వైద్య శ్రీధర్, చిరంజీవి, నల్లపు రమేష్, ప్రేమ్ సింగ్, రాజబాబు, రాజమౌళి, ప్రభాకర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల బంద్ విజయవంతం



**జన్నారం, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఏబీవీపీ ఇచ్చిన పాఠశాలల బంద్ మంగళవారం విజయవంతంగా ముగిసింది.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు పందిరి మనీష్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా మాఫియా కు బ్రాండ్ అంబాసిడర్ గా సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని అన్నారు. రేషనలైజేషన్ పేరుతో 23 వేల ప్రభుత్వ పాఠశాలలో మూసివేతకు కుట్ర పన్నుతున్నారని, ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల విచ్చలవిడి ఫీజుల దోపిడీకి ప్రభుత్వం రెడ్ కార్పోరేట్ వేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కరువయ్యాయని, విద్యా హక్కు చట్టం అటకెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కాలేజ్ ప్రెసిడెంట్ గుర్రపు రిశ్వంత్,లావుడ్య అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్సర్ గోరి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆలా వెంకటేశ్వర్ రెడ్డి

- బీఆర్ఎస్ నాయకులతో కలిసి కుటుంబ సభ్యులకు పరామర్శ

అడ్డాకుల, జూన్ 23 ( ప్రజా జ్యోతి )
అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మైనార్టీ నాయకుడు, మాజీ మజీద్ కమిటీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి ఆన్సర్ గోరి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న దేవరకద్ర నియోజకవర్గ



మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి మంగళవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆన్సర్ గోరి స్వగృహానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖాన్ని పంచుకుంటూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆన్సర్ గోరి సమాజ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల అభిమానాన్ని పొందారని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అడ్డాకుల మండల అధ్యక్షుడు టి. శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సర్పంచ్ మహిమూద్, మండల మాజీ కో–ఆప్షన్ సభ్యుడు ఖాజా గోరి, మండల నాయకులు ఖాజా మైనుద్దీన్, బొడ్డు రమేష్, మహేష్ యాదవ్, ఎలుసరి బాలరాజు, లతీఫ్ పాషా, జహంగీర్ గోరి, నిరంజన్ గోరి, శ్రీనివాసులు, వెంకటేష్ యాదవ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్ బారిన పడకుండా భవిష్యత్తును కాపాడుకోవాలి

-జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్

నాగర్ కర్నూల్ : జూన్ 23 (ప్రజా జ్యోతి)
యువత డ్రగ్స్ బారిన పడకుండా తమ జీతాలను కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్ అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా మెడికల్ కళాశాలలో యాంటీ డ్రగ్ అవేర్నెస్





కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ పాటిల్ ముఖ్య అతిధిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ డ్రగ్స్ రహిత తెలంగాణ మనందరి లక్ష్యమని డ్రగ్ ఏ విధంగా జీవితాన్ని నాశనం చేస్తుందో తెలుసు కావున మీరు డ్రగ్ బారిన పడకుండా మీ యొక్క చక్కని భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని అన్నరు. మీ కుటుంబంలో మీయొక్క ఊరిలో అందరినీ యాంటీ డ్రగ్ మీద అవగాహన కల్పించి ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్టు,రవాణా చేస్తున్నట్టు మీకు తెలిసిన 1908 కి కాల్ చేసి తెలపాలని తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు.డ్రగ్స్ బారినపడి ఏవిధంగా విద్యార్థులు జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారనే దానిపై వీడియోలను విద్యార్థులకు సూచించిచారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పి .వెంకటేశ్వర్లు,డి.ఎస్.పి శ్రీనివాస్,సీఐ అశోక్ రెడ్డి,ఎస్సై గోవర్ధన్,నాగర్ కర్నూలు జిల్లా ఈగల్ టీం ఎస్సై రామ్ లాల్ నాయక్,మెడికల్ కాలేజీకి చెందిన ఉపాధ్యాయులు,200 మంది మెడికోస్ పాల్గొన్నారు.

## వడ్డేపల్లిలో విత్తన మేళా ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు

రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఆధునిక ఎరువులు అందించాలి

వడ్డేపల్లి జూన్ 23(ప్రజా జ్యోతి):
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళా–విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ,"రైతులు దేశానికి వెన్నెముక వంటివారు.రైతు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది"అని అన్నారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించి,అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న ఆయన,విత్తన మేళా ద్వారా రైతులకు సన్న వడ్ల విత్తనాలు,పప్పు





దినుసులు, నూనెగింజలు,కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా,నానో డీఏపీ వంటి ఆధునిక ఎరువులను సబ్సిడీపై అందిస్తున్నట్లు తెలిపారు.వీటి వినియోగంతో సాగు ఖర్చులు తగ్గడంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక సర్పంచులు,ఎంపీటీసీలు,వ్యవసాయ శాఖ ఏడీఏ,ఏఓలు,ఏఈఓలు,రైతు సమన్వయ సమితి సభ్యులు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# హన్వాడలో విత్తన-ఎరువుల మేళా ప్రారంభం

- నాణ్యమైన విత్తనాలే వినియోగించాలి.. నకిలీ విత్తనాల విక్రేతలపై కఠిన చర్యలు

మహబూబ్‌నగర్, జూన్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో ) :
రైతులు నాణ్యమైన, ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



సూచించారు. నకిలీ విత్తనాలు, గడువు ముగిసిన విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
హన్వాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన–ఎరువుల మేళాను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, అక్రమాలకు పాల్పడే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలనే లక్ష్యంతో 'రైతు ముంగిట్లో' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.
ఈ మేళాల ద్వారా రైతులకు పంటలు, పప్పుదినుసులు, నూనెగింజలు, కూరగాయల విత్తనాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులకు అనుగుణంగా నానో యూరియా, నానో డి.ఏ.పీ. ఎరువులను ప్రదర్శిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. యూరియాను మోతాదుకు మించి వినియోగించకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపుతో పాటు రైతుల ఖర్చులను తగ్గించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ద్వారా ఎంపిక చేసిన రైతు వేదికల వద్దే ఎరువులు అందుబాటులో ఉండేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. దీంతో రైతులు గ్రామ స్థాయిలోనే విత్తనాలు, ఎరువులు పొందగలరని, సమయం, రవాణా ఖర్చులు ఆదా అవుతాయని వివరించారు. అనంతరం కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులు, శాస్త్రీయ సూచనలు, వ్యాధి నివారణ చర్యలపై ఉద్యాన శాఖ రూపొందించిన ప్రత్యేక పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు.
రైతులు కూరగాయల సాగుపై అవగాహన పెంచుకొని అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యాన అధికారి వేణుగోపాల్, జిల్లా సహకార అధికారి కృష్ణ, తహశీల్దార్ కిష్టా నాయక్, ఎంపీడీవో యశోదమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తప్పులేకుండా ఓటరు జాబితా సవరణ నిర్వహించాలి బీ ఎల్ ఓలకు కలెక్టర్ ఖుష్బూ గుప్తా దిశానిర్దేశం

మహబూబ్‌నగర్, జూన్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )
జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎటువంటి తప్పులు, లోటుపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్త ఖుష్బూ గుప్తా బూత్ లెవల్ అధికారులకు సూచించారు. మంగళవారం హన్వాడ మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన బీ ఎల్ ఓల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి బీ ఎల్ ఓ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిలోని ప్రతి ఇంటిని జూన్ 25 నుంచి జూలై 24 వరకు సందర్శించి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి వారి వివరాలను సేకరించాలని తెలిపారు. ప్రతి ఫారంపై ఓటరు తాజా ఫొటోను తప్పనిసరిగా అతికించాలని సూచించారు.
ఓటర్ల వివరాలను సేకరించే సమయంలో వాటిని కచ్చితత్వంతో నమోదు చేయాలని, ఓటర్ల మ్యాపింగ్‌ను కూడా సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2002 ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాతో పోల్చి వివరాలను పరిశీలించాలని, ఏవైనా వ్యత్యాసాలు గుర్తించినట్లయితే సంబంధిత ధ్రువపత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి సవరణలు చేపట్టాలని పేర్కొన్నారు. పాత, కొత్త ఓటరు జాబితాల మధ్య వ్యత్యాసాల కారణంగా ఆన్‌లైన్ ద్వారా నోటీసులు వచ్చిన వెంటనే సంబంధిత ఓటర్లకు వాటిని అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించి వివరాలను నవీకరించాలని సూచించారు. మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు



వెళ్లిపోయిన ఓటర్ల పేర్లను తొలగించే ముందు తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి, భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. హన్వాడ మండలంలో 48 పోలింగ్ కేంద్రాలకు 48 మంది బూత్ లెవల్ అధికారులను నియమించినట్లు మండల తహసీల్దార్ కిష్టయ్య నాయక్ కలెక్టర్‌కు వివరించారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బీ ఎల్ ఓలకు సమగ్ర శిక్షణ ఇచ్చి, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఓటర్ల పేర్లు, అక్షరదోషాలు, ఇంటి చిరునామాలు తదితర వివరాల్లో మార్పులు అవసరమైన సందర్భాల్లో సరైన ధ్రువపత్రాల ఆధారంగా మాత్రమే సవరణలు చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు.
ఈ సమావేశంలో మండల తహసీల్దార్ కిష్టయ్య నాయక్, ఎంపీడీవో యశోదమ్మ, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తికి ఘన వీడ్కోలు

మహబూబ్‌నగర్, జూన్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )
మహబూబ్‌నగర్ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తిగా విధులు నిర్వహించిన కళ్యాణ్ చక్రవర్తి జోగులాంబ గద్వాల జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పదోన్నతి పొంది బదిలీ కావడంతో మంగళవారం మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత మాట్లాడుతూ మహబూబ్‌నగర్ బార్ అసోసియేషన్‌కు రాష్ట్రవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని, ఇక్కడ పనిచేసే అవకాశం దక్కడం అదృష్టంగా భావించాలని అన్నారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తికి న్యాయవాదుల నుంచి లభించిన ఆదరణ, అభిమానాలు ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.
బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌రావు మాట్లాడుతూ కళ్యాణ్ చక్రవర్తి అందించిన సేవలు చిరస్మరణీయమని, ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. సన్మానానికి స్పందించిన కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ కోర్టులో పనిచేయడం తనకు ఎంతో సంతృప్తిని



ఇచ్చిందని, ఇక్కడి నుంచి వెళ్లడం బాధగా ఉందన్నారు.
న్యాయవాదులు, సహచర న్యాయమూర్తులు అందించిన సహకారం ఎప్పటికీ మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డబ్బుల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు పెబ్బేటి వెంకటయ్య, మాజీ అధ్యక్షులు చంద్రమౌళి, అనంతరెడ్డి, అనిల్‌కుమార్, న్యాయవాది సొసైటీ అధ్యక్షురాలు రోహిణి అయ్యంగార్, ప్రధాన కార్యదర్శి కాంతారెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఎన్‌పి వెంకటేష్, స్వదేశ్, వై. రవికుమార్ యాదవ్, గడ్డం గోపాల్, సి. రాజేందర్ కుమార్, శర్మ, మల్లారెడ్డి, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## క్రైమ్ కంట్రోల్, రికార్డుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

ఎన్ హెచ్ - 44పై ట్రాఫిక్ సమస్యలు లేకుండా నిరంతర పర్యవేక్షణ

రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 23 ( ప్రజా జ్యోతి బ్యూరో )
వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ జానకి మంగళవారం రాజాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పనితీరును క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోద



వుతున్న నేరాలు, పెండింగ్ కేసులు, రౌడీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు, బైండోవర్ కేసుల పురోగతిని సమీక్షించిన ఎస్పీ, నేరాల నియంత్రణలో పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులపై నిరంతర నిఘా కొనసాగిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి సమస్యలను ఓపికగా విని చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కరించే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై మరింత విశ్వాసం పెరిగేలా సేవాభావంతో విధులు నిర్వర్తించాలని తెలిపారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చూడాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా పనిచేయాలని అన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించిన ఎస్పీ, వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే నేరుగా జిల్లా ఎస్పీ కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ స్టేషన్ పరిధిలో జరిగే ప్రతి అంశంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సిబ్బందితో సమన్వయం పెంపొందించుకొని సమర్థవంతమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జాతీయ రహదారి ఎన్ హెచ్ –44 ఉండటంతో ట్రాఫిక్ రద్దీ, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేష్, రాజాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

నాగర్ కర్నూల్ : జూన్ 23 (ప్రజా జ్యోతి)
నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్





ఎమ్మెల్యే డా.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి వారి సతీమణి డా.కూచుకుళ్ల సరిత రాజేష్ రెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని,నాగ ర్‌కర్నూల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని దైవాన్ని ప్రార్థించారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ప్రీ ప్రైమరీ పీఎం శ్రీ విద్యను అంగన్వాడి కేంద్రాలలో కొనసాగించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- ప్రతి నెల 1వ తేదీన వేతనాలు చెల్లించాలి
- బి శివ వర్మ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు

కొల్లాపూర్ జూన్ 23 ప్రజా జ్యోతి
నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండల కేంద్రంలో అంగన్వాడి యొక్క డిమాండ్లతో కూడుకున్న వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం



ఇవ్వడంజరిగింది.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి శివ వర్మ, అంగన్వాడి యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కే నీరజ మాట్లాడుతూ. అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ప్రతి నెల 1వ తేదీన వేతనం చెల్లించాలి, గతం ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీప్రైమరీ పి.ఎం. శ్రీ మొత్తం 4,131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి.కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి ఐసిడిఎస ను బలోపేతం చేయాలి.
కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వేతనాలు సకాలంలో రావట్లేదు. ఎప్పుడొస్తాయో స్పష్టత ఉండట్లేదు దీనివల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు కావున వేతనాలు ప్రతి నెల 1వ తేదీన వచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తేది. 26.05. 2026న జారీ చేసిన ఆర్.సి. నెం. 830284(2102) / టిఎస్ఎస్ / పి.డి.జి/టి6/2025 సర్క్యులర్ తక్షణమే రద్దు చేయాలి. గతం, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం చేసిన ప్రీ ప్రైమరీ, పి.ఎం. మొత్తం 4,131 కేంద్రాలను తక్షణమే రద్దు చేయాలి ఈ కేంద్రాలను అంగన్వాడీలకు అప్పగిస్తూ వెంటనే ప్రభుత్వం నిర్ణయం చేయాలి. ఐ.సి.డి.ఎస్ కు అత్యంత ప్రమాదకరమైన ప్రస్తుత ప్రీ ప్రైమరీ, పి.ఎం. శ్రీ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ గత 50 సం॥రాల నుండి పేద ప్రజలకు సేవలందిస్తున్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికులున్నారు. నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు సమస్యల పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్సు రూ.18,000/-ల



వేతనం పెంచుతామని, పి.ఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది. కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది అయినా నేటికి వేతనాలు పెంచలేదు. 24 రోజుల సమ్మె వేతనాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్స్ ఎరియర్స్, పి.ఆర్.సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు ఖాళీ పోస్టుల భర్తీ తదితర ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. వీటన్నింటినీ పరిష్కరించాలని కోరుతున్నాము పై అంశాలతో పాటు ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎన్ఐపి2020 చట్టాన్ని కూడా వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్రంలో తెచ్చిన 2026 ఎడ్యుకేషన్ పాలసీని సవరించాలని, ఫ్రీ ప్రైమరీ పి.ఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్కు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు హుస్సేన్ అమ్మ, నాయకురాలు చెన్నమ్మ, భావన, పుష్పలత, జయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## వంగపహాడ్ సమీపంలో రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి

**హసన్‌పర్తి, జూన్ 23(ప్రజాజ్యోతి) :** హసన్‌పర్తి మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. హసన్‌పర్తి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వంగపహాడ్ గ్రామానికి చెందిన రైతు మద్దెల చిన్న రవీందర్ (60) సోమవారం సాయంత్రం తన ద్విచక్రవాహనంపై వ్యక్తిగత పనిమీద హసన్‌పర్తి వైపు బయలుదేరారు. వంగపహాడ్ గ్రామ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు కూడలి వద్ద మలుపు తిరుగుతున్న సమయంలో ములుగు వైపు నుంచి హైదరాబాద్ దిశగా అతివేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్న రవీందర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను హనుమకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.ప్రమాదానికి కారణమైన ద్విచక్రవాహనాన్ని మడికొండ గ్రామానికి చెందిన యువకుడు ఒగ్గు జగదీశ్ నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మృతుడి కుమారుడు మద్దెల రాకేశ్ ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు



**రాయపర్తి జూన్ 23, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సన్నిహిత అనుచరుడు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పరుపాటి శ్రీనివాస్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ నాయకులు కర్ర రవీందర్ రెడ్డి, లేతకుల రంగారెడ్డి, బందెల బాలరాజు, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గాదె రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, చిన్నల ఉప్పలయ్య, చందు రామ్, సంకినేని ఎల్లస్వామి, ఎనగందుల యాదగిరి, మచ్చ సత్యం, పుల్ల ఎల్లగౌడ్, ఆవుల కేశవ రెడ్డి, మాలోత్ వసుంధర్, మేకల మహేష్, తెరల సైదయ్య, పుల్ల శ్రీనివాస్, ఈరెడ్డి చంద్రారెడ్డి, నేతవత్ మన్సూర్, నేతవత్ శ్రీధర్, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ, ఆయన ప్రజాసేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## వర్ధన్నపేటలో విత్తన మేళా ప్రారంభం

**– విత్తన మేళాలు నిర్వహించడం అభినందనీయం**
**ఏఎంసీ చైర్మన్ నరకుడు వెంకటయ్య**






**వర్ధన్నపేట, జూన్ 23,ప్రజా జ్యోతి :** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచే లక్ష్యంతో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విత్తన మేళా (సీడ్ మేళా) కార్యక్రమాన్ని మంగళవారం వర్ధన్నపేట రైతు వేదిక వద్ద మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా రైతు వేదికల ద్వారా విత్తన మేళాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. విత్తన మేళా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు రకాల వరి వంగడాలను మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచిస్తూ, ఆ వంగడాలకు మాత్రమే ప్రభుత్వం ప్రకటించిన ఎకరాకు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ డైరెక్టర్ ఖీమా నాయక్, వర్ధన్నపేట డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు గజ్జెల నరసింగం, వర్ధన్నపేట వ్యవసాయ శాఖ అధికారి విజయ్ కుమార్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, విత్తన డీలర్లు, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## సూర్య తండలో దుర్గమ్మ తల్లి, బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన

**పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**రాయపర్తి జూన్ 23 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం సూర్య తండ గ్రామంలో నిర్వహించిన దుర్గమ్మ తల్లి మరియు నూతన బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో మంగళవారం పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి మరియు బొడ్రాయి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానిక ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పే ఇటువంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకి ఇతర ప్రజాప్రతినిధులకు, నిర్వాహకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర్య తండా ప్రజా ప్రతినిధి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీతి నిజాయితీకి మారుపేరు రాజారపు ప్రతాప్





- ప్రజా సేవకుడు ప్రతాప్ సేవలు చిరస్మరణీయం
- ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రతాప్
- సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి

**పెద్ద పెండ్యాల, జూన్ 23 :** నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచి పేద ప్రజల్లో అనేక సేవలు అందించి చిరస్థాయిగా నిలిచిన ఏకైక రాజకీయ వ్యక్తి రాజారపు ప్రతాప్ అని ఆయన సేవలు చిరస్మరణీయమని సీనియర్ జర్నలిస్టు , తెలంగాణ రాష్ట్ర పద్మశాన సంఘం మీడియా ఇన్చార్జి చింతకింది కృష్ణమూర్తి పద్మశాలి అన్నారు. మంగళవారం ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామంలో గల ఆర్కే గార్డెన్లో సీనియర్ లీడర్ పేదల పెన్నిధి స్వర్గీయ ప్రతాప్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నాలుగు దిశాబ్దాల పాటు సామాజిక సేవే లక్ష్యంగా పనిచేస్తూ వివిధ రాజకీయాల్లో పనిచేసిన గొప్ప మహనీయుడు రాజారావు ప్రతాప్ అని ఆయన కొనియాడారు రాజారపు ప్రతాప్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని ఆయన అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు పొంది మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి నేపథ్యంలో బడుగు బలహీన వర్గాలకు దళిత మైనార్టీ వర్గాలకు సేవలు అందించి ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రతాప్ ఆశయ సాధన కోసం సభ్యులతో పాటు మేము రాజకీయాలలో కచ్చితంగా ముందుంటామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక సేవకుడు చిలువేర్ శంకర్, పద్మశాలి సీనియర్ జర్నలిస్టులు రవి యాదవ్, శ్రీనివాస్, బిర్రు సతీష్, ప్రతాప్ కుటుంబ సభ్యులు, భార్య, పిల్లలు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి






### విద్యార్థులకు హసన్‌పర్తి సీఐ మహేందర్ సూచన

**హసన్‌పర్తి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి లో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నిర్మూలనపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.కార్యక్రమానికి హసన్‌పర్తి సీఐ ఎ. మహేందర్, ఎస్సై దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ ఎ. మహేందర్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించి, వాటికి దూరంగా ఉండటం ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చని తెలిపారు. మాదకద్రవ్యాల విక్రయం, రవాణా లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ఇందుకోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులందరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, సమాజాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు బాధ్యతాయుతంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మసాగర్ రైతు వేదికల్లో విత్తన మేళా ప్రారంభం

**జూన్ 30 వరకు రైతులకు నాణ్యమైన సన్నరకం వరి విత్తనాల విక్రయాలు**






**ధర్మసాగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి):**
రైతులకు నాణ్యమైన సన్నరకం వరి ధాన్య విత్తనాలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విత్తన మేళా కార్యక్రమం ధర్మసాగర్ మండలంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మండలంలోని ధర్మసాగర్, ఎల్కుర్తి, నారాయణగిరి, పెద్దపెండ్యాల, తాటికాయల రైతు వేదికల్లో గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి (ఎంఏవో) రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు నాణ్యమైన, ధృవీకరించబడిన సన్నరకం వరి విత్తనాలను సులభంగా అందించేందుకు విత్తన డీలర్లు ఆయా రైతు వేదికలను కేంద్రాలుగా చేసుకొని విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. అలాగే విత్తన డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు), గ్రామ సర్పంచ్‌లు, పీఏసీఎస్ సీఈఓ రాజిరెడ్డి, విత్తన డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యపై ఉప కులాలు దృష్టి సారించాలి

**ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ మడిపల్లి శ్యామ్ మాదిగ**






**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించగా ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా మడిపల్లి శ్యామ్ మాదిగ హాజరై మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు నుండి ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్నో త్యాగాలు చేసి పోరాటాలు చేసి అమరులైన మాదిగ మాదిగ ఉప కులాల బిడ్డలు మనకు అందించిన ఫలితాలే ఈరోజు ఎస్సీ వర్గీకరణ రూపంలో ఉప కులాలకు అందుబాటులోకి వచ్చాయని అందులో భాగంగా మందకృష్ణ మాదిగ గోటు విలేజ్ కార్యక్రమం ద్వారా మాదిగలకు విద్యారంగంలో ముందు వరుసలో ఉంచాలని పిలుపుమేరకు ఈరోజు మహాదేవపూర్ మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న ఎస్సీ ఉపకులాలు వర్గీకరణ ఫలితాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ జిల్లా ఇన్చార్జి మడిపల్లి శ్యామ్ మాదిగ, మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ,జిల్లా ఉపాధ్యక్షులు దొర్నాల రాజేందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరపు నరేష్, టౌన్ అధ్యక్షుడు చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు నల్ల బుగ్గ ధర్మయ్య,చింతకుంట్ల రాందాస్, చింతకుంట్ల రాము, లింగాల సుశాంత్, చింతకుంట్ల సాయి, లింగాల సుదర్శన్, చింతకుంట్ల సతీష్, కొలుగూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మీజిల్స్, రూబెల్లా, అనుమానిత కేసులను వెంటనే నివేదించాలి

**– డీఎంహెచ్ఓ డాక్టర్ ఎస్.డి. రామ్‌కుమార్..**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి జూన్ 23 (ప్రజాజ్యోతి) :** మీజిల్స్, రూబెల్లా పోలియో వ్యాధుల నియంత్రణలో భాగంగా పిల్లల్లో జ్వరంతో పాటు దద్దుర్లు కనిపించినా, శరీరంలోని ఏ భాగమైనా పాక్షికంగా బలహీనపడినట్లు గుర్తించినా వెంటనే సంబంధిత వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి అందించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రామ్‌కుమార్ సూచించారు. మంగళవారం డీఎంహెచ్ఓ కార్యాలయంలో మీజిల్స్-రూబెల్లా సర్వైలెన్స్ (నిఘా) కార్యక్రమంపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న పిల్లల వైద్య నిపుణులు, ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామ్‌కుమార్ మాట్లాడుతూ, పిల్లలకు సంపూర్ణ వ్యాధి నిరోధక టీకాలు అందిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మీజిల్స్, రూబెల్లా అనుమానిత లక్షణాలతో కూడిన కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. జ్వరం, దద్దుర్లు ఉన్న పిల్లల సమాచారం అందిన వెంటనే నమూనాలు సేకరించి పరీక్షల కోసం పంపిస్తామని, పాజిటివ్‌గా నిర్ధారణ అయితే సంబంధిత ప్రాంతాల్లో తక్షణ నియంత్రణ చర్యలు చేపడతామని పేర్కొన్నారు. అలాగే 15 సంవత్సరాల లోపు పిల్లల్లో శరీరంలోని ఏ భాగమైనా బలహీనపడినట్లు గుర్తించినా సమాచారం అందించాలని, అటువంటి కేసుల నుంచి కూడా నమూనాలు సేకరించి పరీక్షలకు పంపిస్తామని తెలిపారు. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇచ్చిన



అనంతరం ఏవైనా చిన్నపాటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వాటిని కూడా అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ నెల 28న నిర్వహించనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రైవేట్ వైద్యులు కూడా భాగస్వాములు కావాలని, ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు అందేలా తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో పరకాల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వంశీకృష్ణ, పిల్లల వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ పి. రమేష్, కోశాధికారి డాక్టర్ అన్వేషిని, డిప్యూటీ సివిల్ సర్జన్లు డాక్టర్ రజిత, డాక్టర్ మురళి, జీఎంహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మానస నరహరి, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జ్ఞానేశ్వర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రుబీనా, డెమో వి. అశోక్ రెడ్డి, స్టాటిస్టికల్ అధికారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు మహమ్మారిపై విద్యార్థుల్లో చైతన్యం






**హసన్‌పర్తి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం చింతగట్టు అల్‌ఫోర్స్ కళాశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ, ఎస్సై, పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో చిత్రలేఖన పోటీలు నిర్వహించి, మత్తు పదార్థాల నిర్మూలనపై తమ ఆలోచనలను వ్యక్తపరచేలా ప్రోత్సహించారు. అనంతరం మత్తు వ్యతిరేక ప్రతిజ్ఞ, సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని పోలీసులు సూచించారు. మత్తు నిర్మూలన సందేశాన్ని విస్తృతంగా చాటిచెప్పేందుకు మత్తు వ్యతిరేక యోధులుగా విద్యార్థులతో స్వీయ చిత్రాల కార్యక్రమం కూడా నిర్వహించారు. కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా స్పందించారు.

## ఎస్బిఐ ఆశ స్కాలర్ షిప్‌కు పెరికేడు విద్యార్థినీ కార్తిక ఎంపిక



**రాయపర్తి, జూన్23 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పెరికవేడు గ్రామానికి చెందిన విద్యార్థిని కార్తీక ఎస్బిఐ ఆశ స్కాలర్షిప్‌కు ఎంపికైనట్లు పెరికవేడు జెడ్పిహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్‌బిఐ ఆశ స్కాలర్ షిప్‌కు ప్రతిభ కలిగిన విద్యార్థిని ఎంపిక అయింది అన్నారు. దేశ వ్యాప్తంగా 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోగా కొన్ని వేల మంది విద్యార్థులలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న సట్ల కార్తీక తండ్రి రాజు ఎంపిక అయింది. తద్వారా ఆ విద్యార్థినికి ఒక సంవత్సరానికి గాను 15 వేలు తన బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు ఎస్‌బిఐ ఆశ స్కాలర్ షిప్ ప్రతినిధులు ఇ-మెయిల్ ద్వారా తెలియజేశారు. విద్యార్థిని కార్తిక కాలర్ షిప్‌కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్కాలర్షిప్ ఎంపిక కోసం కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 23 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ లో ఎస్సై సాంబమూర్తి వాహన తనిఖీలు చేపడుతున్న క్రమంలో నమ్మదగిన సమాచారంతో మహదేవపూర్ నందు ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న కుదురుపల్లి గ్రామానికి చెందిన గోగుల ప్రసాద్ ట్రాక్టర్ ఆపి తనిఖీ చేయగా ఎలాంటి డాక్యుమెంట్ లు చూపించకపోవడంతో ట్రాక్టర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సాంబమూర్తి తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా మీసాల ప్రకాష్



**వరంగల్ సిటీ, జూన్ 23(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత మీసాల ప్రకాష్ నియామకమయ్యారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సేవా కార్యక్రమాల్లో ఆయన సుదీర్ఘకాలంగా కీలక పాత్ర పోషిస్తున్నారు. మంత్రి కొండా సురేఖ, కొండా మురళిలకు అత్యంత ఆప్తుడిగా ఉన్న ప్రకాష్‌కు ఈ పదవి దక్కడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు అవసరమైన స్టడీ మెటీరియల్, అత్యాధునిక డిజిటల్ వసతులను కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని లైబ్రరీలను ఆధునీకరించి, విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంచేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి కొండా సురేఖకు మీసాల ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మరింత పురోగతి సాధిస్తుందని స్థానిక నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## బృందావనం కాలువ పనులు ప్రారంభించాలి



మోత్కూరు, జూన్ 23 (ప్రజా జ్యోతి): మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామం నుండి అడ్డగూడూరు వరకు బృందావనం కాలువ పనులను వెంటనే ప్రారంభించాలని మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం లో ఒక కోటి రూపాయలతో నిధులు విడుదల చేయడం జరిగింది కనుక పనులు ప్రారంభించాలని కోరారు. అలాగే భువనగిరి నుండి ధర్మారం గ్రామం వరకు బునాదిగాని కాల్వ గత ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరు చేయడం జరిగిందని, పనులు ప్రారంభించ కుండా ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తుందని ఆయన విమర్శించారు. మోత్కూర్ లోని బృందావన్ కాలువ పనులు వెంటనే ప్రారంభించాలని, కాల్వను పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.

## కలం విప్పే జర్నలిస్ట్... ప్రాణాల కోసం నరం విప్పిన ఉమేష్

### 39వ సారి రక్తదానంతో మరో ప్రాణానికి అండగా నిలిచిన వాస్తవవాది



తుంగతుర్తి, జూన్ 23,(ప్రజా జ్యోతి): సమాజ సమస్యలపై తన కలంతో నిరంతరం పోరాడే ప్రముఖ జర్నలిస్ట్, కవి కొండగుడుపుల ఉమేష్ (వాస్తవ వాది) మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. అత్యవసరంగా రక్తం అవసరమైన ఓ మహిళ ప్రాణాలను కాపాడేందుకు హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం తన 39వ రక్తదానాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడ గ్రామానికి చెందిన చింతకుంట్ల మధు సతీమణి జానకి చికిత్స పొందుతుండగా రక్తం అవసరమైంది. విషయం తెలుసుకున్న ఉమేష్ వెంటనే స్పందించి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారు. ఆయనతో పాటు చింతకుంట్ల మధు, ఇరుగు ప్రశాంత్, మల్లెపాక మధు కూడా రక్తదానం చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు.2013 నుంచి రక్త దానాన్ని జీవిత లక్ష్యంగా మార్చుకున్న ఉమేష్, ఇప్పటివరకు 39 సార్లు రక్తదానం చేసి ఎందరో బాధితులకు అండగా నిలిచారు. రక్తదానం వల్ల ఎలాంటి అనారోగ్య సమస్యలు రావని, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రక్తం కొరత కారణంగా ఏ ఒక్కరి ప్రాణం కూడా కోల్పోకూడదనే సంకల్పంతో తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ఉమేష్ తెలిపారు. ఈ సందర్భంగా నిమ్స్ ఆసుపత్రి సిబ్బంది, రోగి కుటుంబ సభ్యులు, మిత్రులు ఆయన సేవా తత్వాన్ని అభినందించారు. రక్తదానం చేసిన మిత్రబృందాన్ని కూడా వారు ప్రత్యేకంగా ప్రశంసించారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు


మోత్కూర్, జూన్ 23 (ప్రజా జ్యోతి): జన సంగ్ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలను మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల



మురళీధర్ రెడ్డి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండొద్దని బలంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వినిపించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఆశయాల కోసం 370 ఆర్టికల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రద్దు చేశారని పేర్కొన్నారు. బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, జిల్లా నాయకులు కె .నాగార్జున రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, మండల నాయకులు చేకూరి మల్లేశం, జినుకల దశరథ, అన్నపు సత్యనారాయణ, తిరుమలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర స్థాయి అధికారుల బృందం

గరిడేపల్లి,జూన్ 23 (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ల ఏర్పాటులో భాగంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను రాష్ట్ర స్థాయి అధికారుల బృందం మంగళవారం సందర్శించి



సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేసే అవకాశాలపై అధికారులు క్షేత్రస్థాయిలో అధ్యయనం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదులు,ప్రయోగశాలలు, తాగునీరు,పారిశుధ్యం,క్రీడా మైదానం,విద్యార్థుల నమోదు, విద్యా ప్రమాణాలు తదితర అంశాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న వనరులు, భవిష్యత్ అవసరాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు.పాఠశాలలో మధ్యాహ్న భోజనం స్వీకరించి సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్ర బృందం పర్యటనతో గరిడేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు తెలంగాణ పబ్లిక్ స్కూల్ హోదా లభించే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు,తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ పరిశీలన కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ అడిషనల్ డైరెక్టర్ లింగయ్య, హైదరాబాద్‌కు చెందిన ఈఈ సనావుద్దీన్,పీజీఈఐడీసీ ఈఈ భాను ప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్,డీఈఈ రమేష్, మండల విద్యాధికారి పానుగోతు చత్రు నాయక్,ఏఈఓ ఓబిలేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించేది ప్రైవేటు విద్యా సంస్థలే అని మరవద్దు !

మోత్కూరు, జూన్ 23 (ప్రజా జ్యోతి): ఉచిత విద్య, ఉచిత వైద్యం ఈ రెండు



అంశాలు పూర్తి స్థాయిలో అమలు కావాలంటే భారత దేశంలో చాలా సమయం పడుతుంది. ధనికులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తే... ఆర్థిక స్తోమత లేని పేద, మధ్య తరగతి వారు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపిస్తారు. ఇందులో ఎవరి ఇష్టం వారిది. కానీ మోత్కూరు మండలంలోని కొన్ని గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు అత్యుత్సాహం చూపి గ్రామాలకు వచ్చే ప్రైవేట్ పాఠశాలల బస్సులను అడ్డుకుంటూ అత్యుత్సాహం చూపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే తమ లక్ష్యం అని చెప్పుకొస్తున్నారు. కానీ మార్పు అనేది రాత్రికి రాత్రి రాదనే విషయాన్ని మరిచి పోతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల తీరు నాటితో పోలిస్తే నేడు ఎంతో మార్పు వచ్చిందనడంలో ఎటువంటి సందేహం లేదు. కానీ ఒకప్పుడు ప్రభుత్వ విద్యా వ్యవస్థలో విద్యార్థులకు సరిగా బోధన చేయక పోవడం వల్లనే ప్రైవేటు విద్యా సంస్థలు నెలకొనడం జరిగిందనే విషయాన్ని మరిచి పోరాదు. డిగ్రీలు, పీజీలు చేసిన నిరుద్యోగులు ఆర్థికంగా ఉన్న వారు కొందరు ఏకంగా ప్రైవేటు విద్యా సంస్థలను నెలకొల్పడంతో పాటు చదువుకున్న ఎంతో మంది నిరుద్యోగులకు నేడు ఉపాధి కల్పిస్తున్నారు.

డిగ్రీ, పీజీ, బీఈడీ పూర్తి కాగానే ప్రభుత్వాలు నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలు వెంటనే ఇవ్వడం లేదు. ఇటువంటి నిరుద్యోగులకు ప్రైవేట్ విద్యాసంస్థలు వేతనాలు చెల్లించి వారి జీవనోపాధికి ప్రైవేట్ విద్యాసంస్థలు సహకరిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లోని బస్సుల వల్ల డ్రైవింగ్ నేర్చుకున్న ఎంతో మంది నిరుద్యోగులు కూడా ఉపాధి పొందుతుండటం గమనార్హం. ప్రభుత్వ పాఠశాల అయినా, ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయులైన త్రికరణ శుద్ధిగా విద్యా బోధన చేస్తేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకుంటారని, ఆ త్రికరణ శుద్ధి అందరు ఉపాధ్యాయులలో ఉన్నప్పుడే సాధ్యమని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయ పడుతున్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రభుత్వ విద్యా సంస్థలు, ప్రైవేటు విద్యా సంస్థలు రెండు అవసరమే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలి. దేని ప్రాధాన్యత దానిదే అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి అని పలువురు మేధావులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. చివరగా ప్రైవేటు పాఠశాలల బస్సులు గ్రామాల్లోకి రావద్దని కొన్ని గ్రామాల సర్పంచులు తీర్మానం చేయడాన్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు వ్యతిరేకిస్తున్నారు. ఇది ఎలా ఉందంటే ఇష్టం లేని పెళ్లిలో బలవంతపు బాసింగం కట్టినట్లు ఉందని విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కూడా అధిక ఫీజులు ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు వసూలు చేయకుండా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా ఆసియన్ చెస్ చాంపియన్ మేకల అభినవ్ జయంతి

### సూర్యచంద్రులు ఉన్నంత వరకు అభినవ్ పేరు చిరస్మరణీయం

### కోదాడ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధృవతార అభినవ్

కోదాడ టౌన్, జూన్ 23 (ప్రజా జ్యోతి): సూర్యచంద్రులు ఉన్నంత వరకు క్రీడారంగంలో ఆసియన్ చెస్ చాంపియన్ మేకల అభినవ్ పేరు చిరస్మరణీయంగా నిలిచిపోతుందని కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న చెస్ చిచ్చరపిడుగు మేకల అభినవ్ 36వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభినవ్ విగ్రహానికి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణలతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు అనేక విజయాలు సాధించి కోదాడ ఖ్యాతిని అభినవ్ ఖండాంతరాలకు వ్యాపింపజేశాడన్నారు. అతి పిన్న వయసులోనే ఆసియన్ చెస్ చాంపియన్‌షిప్ సాధించిన అభినవ్ రోడ్డు ప్రమాదంలో అకాల మృత్యువాత పడటం క్రీడారంగానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి తరం క్రీడాకారులు అభినవ్ స్ఫూర్తితో రాణించి, ఆయన ఆశయాలను సాధించాలని




పిలుపునిచ్చారు. అనంతరం పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదివి డివిజన్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ఒక పేద విద్యార్థికి అభినవ్ జ్ఞాపకార్థం నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. దొంగరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, మాజీ సర్పంచ్ పారా సీతయ్య, ఎంఈఓ సలీం షరీఫ్, మార్కెట్ వైస్ చైర్మన్ షేక్ బషీర్, కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, గంధం పాండు, తోట శ్రీను, తూణం కృష్ణ, షేక్ నయీమ్ రావెళ్ల సీతారామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య,రామినేని శ్రీనివాస రావు, సుందరి వెంకటేశ్వర్లు,బద్దం భద్రారెడ్డి, బొల్లు రాంబాబు, చంద్రశేఖర్, జగన్మోహన్ రావు,పంది తిరపయ్య, బాజాన్, పత్తిపాక జనార్దన్, రహీం, బుడిగం నాని సుందర్ బాబు శ్రీను, చందర్రావు, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి, రూరల్ సీఐ చంద్రబాబు

భువనగిరి,రూరల్ జూన్ 23(ప్రజాజ్యోతి): భువనగిరి మండలం లోని బిఎన్ తిమ్మాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు రచ్చ మల్లికార్జున్ ఆధ్వర్యంలో,డ్రగ్స్ రహిత



అవగాహన సదస్సు కోసం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు,మాట్లాడుతూ మాదకద్రవ్యాలు డ్రగ్స్ వాడటం వలన జరిగే అనర్థాలపై విద్యార్థులకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించి, మాదకద్రవ్యాల (డ్రగ్స్ ) వాడకం వలన శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పూర్తిగా నాశనం చేస్తుంది. మెదడుపై తీవ్ర ప్రభావం చూపి, క్రమంగా జీవితాంతం ఉండే వ్యసనానికి (అడిక్షన్ ) దారితీస్తుంది.దీనివల్ల కుటుంబాలు విచ్ఛిన్నం కావడంతో పాటు అకాల మరణాలు సంభవిస్తాయని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,యువత డ్రగ్స్ భారిన పడకుండా ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు.తల్లిదండ్రులు కూడా మీ యొక్క పిల్లల నడవడికను ఎప్పటికప్పుడు గమనిస్తూ చెడు అలవాట్లకు బానిస,కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.అనంతరం డ్రగ్స్ పై నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు పోలీసు ఉన్నతాధికారులు మోడల్స్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రచ్చ మల్లికార్జున్,భువనగిరి రూరల్ ఎస్ఐ లు అనిల్ కుమార్,శివ కుమార్ రెడ్డి ఉపాధ్యా యులు,వార్డు సభ్యులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఉపసర్పంచ్ మాజీ వార్డు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన !

మోత్కూరు, జూన్ 23 (ప్రజా జ్యోతి): భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో 12 సంవత్సరాలు పరిపాలన



విజయవంతం అయిన సందర్భంగా జాగృతి మాస పత్రికను ప్రత్యేక సంచిక ముద్రించి మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం మేధావులను, ప్రభుత్వ ఉద్యోగులను కలిసి ఆ పత్రికను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల మురళీధర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో అనేక విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయని, అందులో భాగంగా స్వచ్ఛ భారత్, మిషన్ భగీరథ, పేద మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడడానికి మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడారని అన్నారు. ఉజ్వల యోజన ద్వారా పేద కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందించారన్నారు.

అంతేకాకుండా ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద 80 కోట్ల ప్రజలకు ఉచిత రేషన్ అందిస్తూ ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఐదు లక్షల ఉచిత వైద్యం తోపాటు జన ఔషధ కేంద్రాల ద్వారా నాణ్యమైన మందులు అతి తక్కువ ధరలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. రైతుల సంక్షేమ కోసం పీఎం కిసాన్ ద్వారా కోట్లాది రైతుల ఖాతాలకు ఒక్కొక్కరికి 6000 రూపాయలు లబ్ధి చేకూరుస్తూ ప్రజల్లో డిజిటల్ పేమెంట్స్ వంటి సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత మోడీ ప్రభుత్వమే అని అన్నారు. దేశ భద్రత దృశ్య జమ్మూ కాశ్మీర్లో ఆర్టికల్ 370 ను రద్దు చేసి దేశ సమగ్రతను బలోపేతం చేసిందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా రహదారులు, ఎక్స్‌ప్రెస్ వేలు, వందే భారత రైలు విమానాశ్రయాల విస్తరణ చేపట్టి భారత దేశాన్ని ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన నరేంద్ర మోడీ నిలిపారని కొనియాడారు. సోలార్ విద్యుత్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో కూడా భారత్ ముందంజలో ఉందని తెలిపారు. దశాబ్దాల కాలంగా పరిష్కారం కాని సమస్యను శ్రీరామ అయోధ్య ఆలయ నిర్మాణాన్ని సాకారం చేసి భారతీయుల ఆత్మ గౌరవాన్ని కాపాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య, మోత్కూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు చాడ మంజుల, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, గౌరు శ్రీనివాస్ , పోచం సోమయ్య, మండల నాయకులు తిరుమలరెడ్డి, అన్నపు సత్యనారాయణ, బద్దము మహేందర్ రెడ్డి, జినుకల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే భర్తరఫ్ చేయాలి

### డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

తుంగతుర్తి, జూన్ 23,(ప్రజా జ్యోతి): నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే ప్రధాని మోడీ బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని మాజీమంత్రి ఆర్డీఆర్ నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో



ఆయన మాట్లాడుతూ... యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. దేశంలో ఉన్న ప్రతి వేయి మందిలో కేవలం 12 మందికే ఉద్యోగాలు వస్తున్నాయని, రెండు కోట్ల మందికి ఉద్యోగ అవకాశాలు లేకపోవుగా పేపర్ లీకేజ్ ల పేర్లతో విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందని విమర్శించారు. పోటీ పరీక్షల్లో పేపర్ లీకేజీల వల్ల మా భవిష్యత్తు ఆగమవుతుందని స్నేహ అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరమన్నారు. దీంతో చలించిపోయిన రాహుల్ గాంధీ విద్యార్థుల పక్షాన విద్యార్థుల గొంతుకగా చేపట్టిన ఛాత్రోంకి గుజ్ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జోహార్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ రామడుగు నవీన్ చారి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కోరుకొప్పుల నరేష్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, నాయకులు పెద్దబోయిన అజయ్ కుమార్, కుంచాల ప్రవీణ్ రెడ్డి, ఉప్పుల రాంబాబు, చింతకుంట్ల హరీష్, కొండ పరుశ, తొనుకునూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## గంగారం తండాలో రూ.5 లక్షలతో సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 23

ఇందల్వాయి మండల కేంద్రంలోని గంగారం తండా గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్ఆర్ఈజీఎస్) నిధుల ద్వారా రూ.5 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ప్రారంభించారు






ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత దిలీప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. గ్రామాల్లో ఏ గల్లీ కూడా సీసీ రోడ్డు లేకుండా ఉండదని, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. అర్హులైన వృద్ధులు, మహిళలు తదితరులు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గృహం లేని నిరుపేద కుటుంబాలు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ సదుపాయం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ప్రజలు సంతోషిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పనులను చూసి ప్రతిపక్షాలు విమర్శలు చేయడం సరికాదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ప్రజా సంక్షేమానికి దూరంగా ఉన్నాయని విమర్శించారు. పేద ప్రజల ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదరించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ధూమ వాడు మిమ్మల్ని బుజ్జి నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందల్వాయిలో ప్రత్యేక విత్తనమేల ప్రారంభం సన్న రకాల వరి విత్తనాలపై ప్రభుత్వ బోనస్

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 23

ఇందల్వాయి రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడం సన్నారకాల వరి సాగును ప్రోత్సహించడం లక్ష్యంగా ఇందల్వాయి మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక విత్తన మేల మంగళవారం ప్రారంభమైంది ఈ విత్తనమేల జూన్ 23 నుంచి 30 వరకు నిర్వహించబడుతుంది. మండలంలోని ఇందల్వాయి లోలా నల్లవెల్లి రైతు వేదికలలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి రైతులకు విత్తనాల విక్రయ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు ఈ నెలలో ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్ తెలిపారు. రైతులకు అందుబాటులో ఉన్న వరి విత్తన రకాల్లో కేఎన్ఎం. 1638. కే ఎన్ ఎం.7715. ఆర్ ఎన్ ఆర్ - 15048. హెచ్ఎంటి సోనా. జైశ్రీరామ్. డబ్ల్యూ జి ఎల్ - 44 బిపిటి.5204 తదితర రకాలు ఉన్నాయి. ఈ సన్న రకాల వరి సాగు చేసే రైతులకు ప్రభుత్వం ప్రత్యేక బోనస్ అందిస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం






చేసుకొని విత్తనాలను కొనుగోలు చేసి సాగు చేయాలని ఆయన కోరారు. వ్యవసాయ శాఖ సిఫార్సేసిన ఈ వరి రకాలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలతో పాటు ప్రభుత్వ ప్రోత్సాహకాలను కూడా పొందవచ్చునని తెలిపారు. రైతులు పెద్ద సంఖ్యలో విత్తనమేలను సందర్శించి ప్రయోజనం పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ తో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఏ ఈ ఓ లు అపూర్వ మనోజ్ రమాకాంత్ రైతులు పాల్గొన్నారు.



## రైతు ప్రయోజనాలను కాపాడడమే ప్రభుత్వ ధ్యేయం

### ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

నవీపేట్:(ప్రజా జ్యోతి)జూన్ 23 : రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి అన్నారు. నవీపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం నిర్వహించిన విత్తన మేళా కార్యక్రమాన్ని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించారు. రైతులకు అందిస్తున్న వివిధ పంటలకు సంబంధించిన వంగడాలను, ఎరువులు, క్రిమిసంహారక మందుల నాణ్యతను పరిశీలించారు. నకిలీ, నాసిరకం విత్తనాల పంపిణీ జరగకుండా, ఎక్కడ కూడా రైతులు నష్టపోకుండా చూడాలని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధికారులకు సూచించారు. నకిలీ విత్తనాలను విక్రయించే డీలర్ల లైసెన్సులను రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించారు. రైతులకు సమర్ధవంతంగా సేవలు అందించేందుకు వీలుగా రైతు వేదికలలో ప్రతి మంగళవారం నిర్వహించే రైతు మేళా కార్యక్రమాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించాలన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ లో పంటల సాగుకు సరిపడా యూరియా, ఇతర ఎరువుల నిలువలు అందుబాటులో ఉన్నాయని రైతులకు భరోసా కల్పించారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా యూరియా పంపిణీ సజావుగా జరుగుతోందని, ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని అన్నారు. తెలంగాణాలో సమర్ధవంతంగా అమలు అవుతున్న ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పద్ధతిని దేశ వ్యాప్తంగా ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని సూచించారు. రైతులు ఎలాంటి అపోహలకు గురి కాకూడదని అన్నారు. మోతాదుకు మించి ఎరువులు వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుందని, నానో యూరియా వినియోగంపై కూడా రైతులు దృషిని కేంద్రీకరించాలని హితవు పలికారు. వీరి వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, వ్యవసాయ అధికారి నవీన్ తదితరులు ఉన్నారు.



## రావుట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల అవగాహన కార్యక్రమం నిర్వహణ

సిరికొండ ( ప్రజా జ్యోతి), జూన్ 23 సిరికొండ మండల కేంద్రంలోని రావట్ల గ్రామంలో యువత మరియు విద్యార్థులను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపడుతున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు రావుట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల (డ్రగ్స్) నివారణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యార్థులకు గంజాయి, హెరాయిన్, కొకైన్, సింథటిక్ డ్రగ్స్, మత్తు మాత్రలు, మద్యం, పొగాకు ఉత్పత్తులు వంటి మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి సవివరంగా వివరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు విద్యాభ్యాసం, కుటుంబ జీవితం మరియు భవిష్యత్తు తీవ్రంగా ప్రభావితమవుతాయని తెలియజేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు మరియు




వినియోగానికి సంబంధించిన చట్టపరమైన నిబంధనలు, వాటికి విధించే శిక్షల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొందరు వ్యక్తులు స్నేహితుల రూపంలో లేదా ఇతర మార్గాల ద్వారా యువతను డ్రగ్స్ వైపు ఆకర్షించే ప్రయత్నాలు చేస్తారని, అలాంటి ప్రలోభాలకు లొంగకూడదని సూచించారు. విద్యార్థులు మంచి స్నేహితులను ఎంచుకోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లు పెంపొందించుకోవడం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు మరియు విద్యపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండవచ్చని వివరించారు. ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు లేదా వినియోగిస్తున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, తమ కుటుంబ సభ్యులు మరియు స్నేహితులకు కూడా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి -- ఆరోగ్యకరమైన, సురక్షితమైన భవిష్యత్తుకు అవును చెప్పండి."

## ప్రభుత్వ పాఠశాలలో గ్రామ విద్యార్థులు చదవాలని తీర్మానం

ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్23

ముప్కాల్ మండలం నాగంపేట్ గ్రామంలో గ్రామ పంచాయతీ పాలక వర్గం వారు గ్రామంలో గల నర్సరీ నుండి 3వ తరగతి వరకు విద్యార్థులు అందరినీ యుపిఎస్ పాఠశాల లోనే చదివించాలని, గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది, ప్రైవేట్ పాఠశాలల్లో ఎవ్వరూ కూడా పంపా వద్దు అని తెలిపారు, ఇట్టి తీర్మాన కాపీను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడుకి మరియు గ్రామ సహకార సంఘం అధ్యక్షులకు కలిసి ఇవ్వడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసరి గంగాధర్, ఉప సర్పంచ్ పంతంగి మదన్ కుమార్, మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి మంచిర్యాల కవిత మేడం, వార్డు సభ్యులు రవి, నారాయణ, సాయిలు,సురేష్, గంగమణి, ముత్తన్న,పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మణ్ , సహకార సంఘం అధ్యక్షులు నల్ల వినయ్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయురాళ్లు అంగన్వాడి టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మీసేవ ఆపరేటర్లకు ఎమ్మార్వో బాలయ్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 23

ఇందల్వాయి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మీసేవ ఆపరేటర్లతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తాసిల్దార్ బాలయ్య అధ్యక్షత వహించి జూన్ 25 6 2026 నుంచి ప్రారంభం కానున్న ప్రత్యేక ఇంటిన్సెవె డివిజన్ (స్పెషల్ ఇంటిన్సివే రెవిషన్ ) కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మీసేవ ఆపరేటర్లు పూర్తి అ సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అర్హులైన ప్రతి ఓటర్ని నమోదు చేయడం. వివరాలు సవరణలు మార్పులు చేర్పులు వంటి కార్యక్రమాలను వేగవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం మీసేవ కేంద్రాల్లో ప్రత్యేక డ్రైవులు నిర్వహించి ప్రజలకు అవసరమైన సేవలు త్వరగా అందించాలని సూచించారు. అలాగే బూత్ లెవెల్ అధికారులు ( బి ఎల్ ఓ లు) క్షేత్రస్థాయిలో చేపట్టి కార్యక్రమాలకు మీసేవ ఆపరేటర్లు సూపర్వైజర్లు సామాన్యాయంతో సహకరించాలని కోరారు ఓటర్ జాబితా కార్యక్రమం సజీవుగా జరిగేలా ప్రతి మీ సేవ కేంద్రం బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. మీసేవ యజమానియానికి కూడా ప్రత్యేక సూచనలు జారీ చేసిన తహసిల్దార్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అవసరమైన దరఖాస్తులను వెంటనే ప్రాసెస్ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ఐ ప్రవీణ్ జిపిఓ ప్రభాకర్ జిపిఓ రాజేష్ డిప్యూటీ మేడం బాలకృష్ణ వనిత చరణ్ అధికారులు పాల్గొన్నారు



## ట్రిపుల్ ఐటికి ఎంపికైన సత్యశోధక్ విద్యార్థిని శ్రీజ

### - సత్కరించిన ప్రిన్సిపాల్ నర్సయ్య

సిరికొండ ( ప్రజా జ్యోతి ), జూన్, 23


రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ , ట్రిపుల్ ఐటీ మహబూబ్‌నగర్‌కు సత్యశోధక్ పాఠశాల విద్యార్థిని డి. శ్రీజ ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేస్తున్నాము. పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 572 మార్కులు సాధించిన డి.శ్రీజ ప్రస్తుతం ట్రిపుల్ ఐటీ మహబూబ్‌నగర్‌లో ప్రవేశం పొందడం పాఠశాలకు, తల్లిదండ్రులకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థిని శ్రీజను ప్రిన్సిపాల్ నర్సయ్య ప్రత్యేక జ్ఞాపికను అందించి ఘనంగా అభినందించారు. తదనంతరం ఆర్.నర్సయ్య మాట్లాడుతూ ఉన్నత విద్యలో స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, పట్టుదల ముందుకు సాగాలని సూచించారు. ట్రిపుల్ ఐటీ ప్రవేశం శ్రీజ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు లలిత మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఇందల్వాయి మండల్ నూతన కాంగ్రెస్ ప్రెసిడెంట్ చింతల కిషన్

నిజాంబాద్ రూరల్ ( ప్రజా జ్యోతి) జూన్. 23

ఇందల్వాయి మండలంలోని నూతనంగా ఎన్నికైన ఇందల్వాయి కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిశారు ఎమ్మెల్యే నివాసంలో కలిశారు ఎమ్మెల్యేకు శాలువా కప్పి సన్మానం చేశారు నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని నూతనంగా ఎన్నికైన ఇందల్వాయి కాంగ్రెస్ ప్రెసిడెంట్ అన్నారు ఎల్లవేళలా మీ తోటి పాడు ఉండాలా అని అన్నారు ఎమ్మెల్యే ఆశీర్వాదంతో కార్యకర్త నుంచి మండల ప్రెసిడెంట్ వరకు వచ్చినందుకు చాలా సంతోషపడుతున్నానని తెలియజేశారు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రెసిడెంట్ కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు కార్యకర్తలే మా బలమని అన్నారు మరియు మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు తెలిపారు



## రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న 'యూరియా యాప్'ను వెంటనే రద్దు చేయాలి

ప్రజాజ్యోతి, బాల్కొండ జూన్23

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో తలపెట్టిన నిరసన కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరిన బాల్కొండ మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హౌస్ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తు బాల్కొండ మండల కోఆప్షన్ నెంబర్ షాహిద్ మాట్లాడుతూ.. రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా చేతులెత్తేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం,తన నిరంకుశ విధానాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూడడం అత్యంత అవివేకం. ఇలాంటి అప్రజాస్వామిక చర్యలతో ప్రభుత్వం ప్రజా వ్యతిరేకతను ఎంతమాత్రం నిలువరించలేదు. రాబోయే రోజుల్లో అన్నదాతల ఆగ్రహం ఉప్పెనగా మారి ఈ నిరంకుశ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం. ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి తక్షణమే 'యూరియా యాప్'ను రద్దు చేయాలని,పాత విధానంలోనే రైతులకు అవసరమైనంత యూరియా అందించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేసారు.





## ప్రైవేటీకరణ నిర్ణయానికి వ్యతిరేకంగా పోచంపాడ్ జల విద్యుత్ కేంద్రంలో నాలుగో రోజు నిరసన

ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్23

యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రంలోని కోల్ మరియు యాష్ ప్లాంట్ల నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు టెండర్లు పిలవడాన్ని నిరసిస్తూ పోచంపాడ్ జల విద్యుత్ కేంద్రంలో ఉద్యోగుల ఆందోళన నాలుగో రోజుకు చేరుకుంది. టీజీపీఈజేఏసీ నాయకులు కె. సతీష్, ఎం.డి. రఫీక్, దేవరాజ్, ఎం. ప్రవీణ్, చంద్రశేఖర్, నరేష్, శృతిమ, రాంబాబు, స్వాతి, ఏ.వి. శ్రీనివాస్ తదితరుల నాయకత్వంలో ఉద్యోగులు భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెన్‌కో ఉద్యోగులకు మద్దతుగా ట్రాన్స్‌కో, డిస్కం ఉద్యోగులు కూడా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. యాజమాన్యం టెండర్ ప్రక్రియను వెంటనే వెనక్కి తీసుకోకపోతే మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జల విద్యుత్ కేంద్ర ఉద్యోగులు, టీజీపీఈజేఏసీ నాయకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రోగులకు ఉచిత మోతి బిందు కంటి చికిత్స

ప్రజాజ్యోతి,బాల్కొండ జూన్23

బాల్కొండ మండలం జలల్ పూర్ గ్రామంలో. గ్రామ సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి.మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యుల సహకారంతో. ఉచిత వైద్య కంటి పరీక్షల శిబిరంలో. ఆపరేషన్ అవసరమైన వారిని గుర్తించి. ముధోల్ హాస్పిటల్ కు 13 మంది రోగులను పంపించగా. అందులో నుండి 11 మందికి మోతి బిందు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించారు. ఆపరేషన్లు జరిగిన రోగులు స్థానిక సర్పంచ్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.



### జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులను
# వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి

● జిల్లా కలెక్టర్, ఎస్పీకి మెదక్ జర్నలిస్టుల వినతిపత్రాలు




**మెదక్ (ప్రజాజ్యోతి ) జూన్ 23 :** నార్సింగి మండల మన తెలంగాణ విలేకరి రాఘవేందర్ పై జరిగిన దాడి ఘటనను మెదక్ జిల్లా జర్నలిస్టులు తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు, పత్రికా స్వేచ్ఛకు విఘాతం కలిగించే చర్యగా అభివర్ణించారు. దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేసి చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బాధితునితో కలిసి మెదక్ జిల్లా జర్నలిస్టులు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలకు వేర్వేరుగా వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ దయాళ్ చారి, టీయూడబ్ల్యూజె (143) జిల్లా నేత సురేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేసిన అంశంపై వార్త ప్రచురించిన నేపథ్యంలో విలేకరి రాఘవేందర్‌పై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడినట్లు వారు పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలను తెలియజే యడం జర్నలిస్టుల విధి అని, తమ వృత్తి బాధ్యతలను నిర్వర్తించే మీడియా ప్రతినిధులపై దాడులు జరగడం అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా రంగం నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిందని, సమాజంలో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, ప్రజా సమస్య లను వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఇటువంటి దాడులు జర్నలిస్టుల్లో భయాందోళ నలు కలిగించడమే కాకుండా పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే ప్రమాదం ఉందన్నారు. రాఘవేందర్ పై జరిగిన దాడి ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టి, దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కేసును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. మీడియా ప్రతినిధుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, విధి నిర్వహణలో ఉన్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వినతిప త్రంలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించేందుకు పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలను ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఉపేక్షించరాదని తెలిపారు. జర్నలిస్టులపై దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుంద ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్, తిమ్మన్నగారి శ్రీధర్, నాగరాజు శర్మ, ఫారుక్ హుస్సేన్, బొందుగుల నాగరాజు, ముప్పనవీన్, గోపాల్ గౌడ్,కామాటి కృష్ణ, లక్ష్మి నారాయణ, పాపన్న పేట శ్రీనివాస్, శ్రీనివాస్ చారి, సందీప్, గోవర్ధన్ రెడ్డి, ఖయ్యూమ్, నీలం, చల్ల రాహుల్, రాఘవులు, మల్లేష్, కార్తీక్, శ్రీహరి, సంగమేష్, రహమాత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ప్రదేశాలలో ఓటు ఉండడం నేరం

● తప్పులేకుండా ఓటరు జాబితా సవరణ నిర్వహించాలి ● తహసీల్దార్ శ్రీనివాస్ చారి



**కొల్చారం జూన్ 23 ( ప్రజా జ్యోతి)** జూన్ 25 నుంచి ప్రారంభం కానున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎటువంటి తప్పులు, లోటుపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహిం చెందుకు మండల ప్రజలు సహకరించాలని తహసీల్దార్ శ్రీనివాస్ చారి సూచించారు. మంగళవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ, ప్రతి బీ ఎల్ ఓ తనకు కేటాయించిన పోలింగ్ కేంద్ర పరిధిలోని ప్రతి ఇంటిని జూన్ 25 నుంచి జూలై 24 వరకు సందర్శించి, ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను అందజేసి వారి వివరాలను సేకరిస్తారని తెలిపారు. ప్రతి ఫారంపై ఓటరు తాజా ఫోటోను తప్పనిసరిగా అతికించాలని సూచించారు. ఓటర్ల వివరాలను సేకరించే సమయంలో వాటిని కచ్చితత్వంతో నమోదు చేయాలని, ఓటర్ల మ్యాపింగ్‌ను కూడా సక్రమంగా పూర్తి చేయాలని ఆదేశించారు. 2002 ఓటరు జాబితాను 2025 ఓటరు జాబితాతో పోల్చి వివరాలను పరిశీలించాలని, ఏవైనా వ్యత్యాసాలు గుర్తించినట్లయితే సంబంధిత ధ్రువపత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి సవరణలు చేపట్టాలని పేర్కొన్నారు. పాత, కొత్త ఓటరు జాబితాల మధ్య వ్యత్యాసాల కారణంగా ఆన్‌లైన్ ద్వారా నోటీసులు వచ్చిన వెంటనే సంబంధిత ఓటర్లకు వాటిని అందజేసి, అవసరమైన పత్రాలను సేకరించి వివరాలను నవీకరించాలని సూచించారు. మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన ఓటర్ల పేర్లను తొలగించే ముందు తప్పనిసరిగా నోటీసులు జారీ చేసి, భారత ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకే చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై బీ ఎల్ ఓలకు సమగ్ర శిక్షణ జరిగిందని , ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేలా సిద్ధం చేసినట్లు తెలిపారు. ఓటర్ల పేర్లు, అక్షరదోషాలు, ఇంటి చిరునామాలు తదితర వివరాల్లో మార్పులు అవసరమైన సందర్భాల్లో సరైన ధ్రువపత్రాల ఆధారంగా మాత్రమే సవరణలు చేపట్టాలని, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా జాగ్రత్త వహించాలని తహసీల్దార్ సూచించారు.

# నాణ్యమైన విత్తనం అధిక దిగుబడికి పునాది

● రైతులు విత్తన మేళాలను సద్వినియోగం చేసుకోవాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్




**మెదక్ (ప్రజాజ్యోతి) జూన్ 23:** రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం జూన్ 23 నుంచి 30వ తేదీ వరకు ప్రతి మండలంలో నిర్వహిస్తున్న విత్తన మేళాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పిలుపు నిచ్చారు. మంగళవారం, జిల్లాలోని మనోహరాబాద్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళాను కలెక్టర్ ప్రారంభించి, విత్తన మేళాలో గల ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు అవసరమైన అన్ని రకాల ధ్రువీకరించిన నాణ్యమైన విత్తనాలను ఒకే వేదికపై సరసమైన ధరలకు అందించేందుకు వ్యవసాయ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసిందన్నారు. రైతు వేదికలలో నిర్వహిస్తున్న ఈ విత్తన మేళాల్లో సన్న వడ్లు, పప్పు దినుసులు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డిఏపి వంటి ఆధునిక వ్యవసాయ ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని సూచించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న సమయంలో యూరియాను అధిక మోతాదులో వినియోగించడం వల్ల భూసారం దెబ్బతింటుం దని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. ప్రతి గ్రామంలో రైతులకు అవసరమైన మేరకు యూరియా అందుబాటులో ఉండేలా తగిన నిల్వలు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్‌లో జిల్లాలో సుమారు 4.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే సుమారు 1 లక్ష మెట్రిక్ టన్నుల అధిక ధాన్యం కొనుగోలు జరిగిందని పేర్కొన్నారు. రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తనం అత్యంత కీలకమని, మంచి పంటకు విత్తనమే పునాది అని పేర్కొన్నారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ అనధికార విక్రయ కేంద్రాల నుంచి విత్తనాలు కొనుగోలు చేయకుండా, ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థలు, ధృవీకరించిన డీలర్ల నుంచి మాత్రమే విత్తనాలు సేకరించాలని సూచించారు. విత్తనాల కొనుగోలు సమయంలో తప్పనిసరిగా బిల్లులు, ధృవీకరణ పత్రాలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు ఇవి ఉపయోగపడతా యని తెలిపారు. విత్తన మేళాల్లో రైతులకు అందుబాటులో ఉన్న వివిధ రకాల పంట వంగడాలు, వాటి ప్రత్యేకతలు, దిగుబడి సామర్థ్యం, తెగుళ్ల నిరోధకత వంటి అంశాలపై వ్యవసాయ అధికారులు పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. రైతులు తమ భూమి స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, అస్థిర వర్షపాతం పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ కాలంలో దిగుబడి ఇచ్చే, వర్షాభావాన్ని తట్టుకునే వంగడాలపై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పంటల వైవిధ్యీకరణ ద్వారా రైతులు ఆర్థికంగా మరింత స్థిరత్వాన్ని పొందగలరని తెలిపారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక సాగు పద్ధతులు, పంటల యాజమాన్యం, ఎరువుల వినియోగం, పురుగు మందుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణా కేంద్రాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ప్రాధాన్యత అని, నాణ్యమైన విత్తనాల సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. ప్రతి రైతు శాస్త్రీయ సాగు విధానాలను అనుసరిస్తూ, వ్యవసాయ శాఖ సూచనల మేరకు పంటల సాగు చేపడితే దిగుబడులు పెరగడంతో పాటు వ్యవసాయ వ్యయాలు తగ్గుతాయని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన విత్తనం, సరైన సాగు పద్ధతులు, సమయానుకూల వ్యవసాయ సలహాలతో రైతులు అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉద్యానవన పంటల సాగు ద్వారా రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని, వాటి ప్రయోజనాలపై గ్రామస్థాయి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డీవో బావయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ సర్పంచ్ అనూష భాస్కర్ యాదవ్, ఏఎంసి చైర్ పర్సన్ కీర్తన విటల్ రెడ్డి, ఏడిఏ టెక్నికల్ వినయ్, ఏ డి ఏ నర్సాపూర్ సంధ్య, మండల వ్యవసాయ అధికారి ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుపై దాడి అమానుషం

● దాడికి పాల్పడిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్23**
మెదక్ జిల్లా నార్సింగి మండలంలో ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసిన షాపులకు గ్రామ పంచాయతీ నోటీసులు జారీ చేసిన విషయంపై వార్త ప్రచురించిన మన తెలంగాణ నార్సింగి విలేకరి రాఘవేంద్రపై సోమవారం జరిగిన దాడిని కౌడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణకు కౌడిపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిజాలను నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులపై దాడులు చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. పత్రికా స్వేచ్ఛను హరిస్తూ మీడియా ప్రతినిధులను భయభ్రాంతులకు గురిచేయాలనే ఉద్దేశంతో ఇటువంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వం, పోలీసు శాఖ పూర్తి స్థాయిలో హామీ ఇవ్వాలని, దాడికి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని, వార్తలు రాసినందుకు జర్నలిస్టులపై దాడులు చేయడం సహించరాని విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి జర్నలిస్టులు మల్లేష్, రాయగిరి సత్యగౌడ్, రవిగౌడ్, అన్వర్ కుమార్, శరత్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# రైతులు ఆరుతడి పంటలు వెయ్యాలి

● ఆయిల్ ఫామ్ పంటలు వేస్తే ఎంతో లాభం ● రైతులు ఆలోచించి పంటలు వేస్తే ఎన్నో లాభాలు ● మొక్కజొన్న పెసర్లు కంది పప్పు దినుసులు వేస్తే రైతులకు ఎంతో మేలు ● గ్రామాల్లో రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ అవగాహన కల్పించాలి ● జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ రైతులకు అవగాహన



**మనోహరాబాద్, 23( ప్రజా జ్యోతి )** రైతులు ఆర్తాడు పంటలు వేసుకొని ఇబ్బంది పడకుండా ఉండాలని సురక్షితంగా లాభాలు పొందాలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు రైతుల ఆలోచించే పంటలు వేసుకుంటే వర్షాభావంతో ఎంతో మేలు చేకూరుస్తారని ఆమె మనోహరాబాద్ రైతు వేదికలో రైతులకు అవగాహన కల్పించారు.. ఎలి నీ నో వర్షపాతం లేకపోవడంతో రైతులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సూచనలు ఇచ్చారు. మంగళవారం రైతు వేదికలో



ప్రజాప్రతినిధులతో పాటు ఇతర వారికి మాత్రమే సూచనలు చేశారని పలు గ్రామాల రైతులు ఆరోపించారు. ఈ బాధ్యత మార్కెట్ కమిటీ చైర్మన్ ఎప్పుడు ఎన్నికలకు తెలియకుండా రైతులను ఎప్పుడు ఏ అవగాహనలో కల్పించారు చూపించాలని అవగాహన తర్వాత వచ్చిన రైతులు మార్కెట్ కమిటీ చైర్మన్ పై పలు విమర్శలు చేశారు. కనీసం వ్యవసాయ అధికారుల కైనా తెలియదా రైతులెవ్వరు ప్రజాప్రతినిధులు ఎవరు అనే విషయం చూస్తున్న ఎలా అవగాహన శాసనం నిర్వహించారు ప్రజావేదికలని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. వరి పంట కంటే దిగుబడి పంట ఆయిల్ ఫామ్ ఏర్పాటు చేసుకోవచ్చు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని కలెక్టర్ ప్రతిమ సింగ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రాతి నర్సింగ్ తో పాటు మనోహరాబాద్ వ్యవసాయ అధికారి స్రవంతి, వీరితో పాటు మండల అధికారులు పలువురు పాల్గొన్నారు. రైతులేకుండా ప్రజాప్రతినిధులతోనే రైతు విత్తనమేల ఏర్పాటు చేయడం సహజం కాదని రైతులు వాపోతున్నారు కాంగ్రెస్ కి వత్తాసు పలుకుతున్న కొందరు ప్రజాప్రతినిధులు రైతు విత్తనమేలనో పాల్గొని పొగడ్తలు చేయడం సరికాదని రైతు వేదిక ముందట ఉన్న రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అసలైన రైతును గుర్తించి రైతు నేస్తం నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాగే పోతూ రైతుల పేరు చెబుతూ ప్రజాప్రతినిధుల దగా చేస్తున్నారని రైతులు విమర్శించారు.

# ప్రభుత్వం సూచించిన సన్నాలకె బోనస్

● దుబ్బాక వ్యవసాయ సహాయ సంచాలకులు మల్లయ్య
● తొగుట మండల రైతు వేదికలలో విత్తన మేళా

**తొగుట, జూన్ 23 (ప్రజాజ్యోతి):**
ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నాలనే పండించాలని, వాటికి మాత్రమే క్వింటాలుకు అయిదు వందల బోనస్ ఇస్తుందని దుబ్బాక వ్యవసాయ సహాయ సంచాలకులు మల్లయ్య తెలిపారు. ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్న వడ్ల విత్తనాలపై అవగాహన కల్పించడానికి తొగుట మండలంలోని రైతు వేదికలైన తొగుట,




వెంకట్రావుపేట, పెద్దమాసంపల్లి రైతు వేదికలలో విత్తన మేళా నిర్వహించగా పెద్ద మాసాన్ పల్లి రైతు వేదికలో వ్యవసాయ సహాయ సంచాలకులు మల్లయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత వానాకాలం సీజన్ లో ప్రభుత్వ మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న ఏడు రకాల సన్న వడ్లను గుర్తించడం జరిగిందని, రైతులు ఈ నిర్ణీత రకాలను పండించే రైతులకే క్వింటాళ్లకు అయిదు వందల రూపాయల అదనపు ప్రోత్సాహకం లభిస్తుందని తెలిపారు. ప్రభుత్వం సూచించిన రకాలలో తెలంగాణ సోన రకం (ఆర్ఎన్ఆర్-15048) పంట కాలం వ్యవధి నూటా ఇరవై నుండి నూటా ఇరవై అయిదు రోజులు ఉంటుందని, ఇవి బ్లాస్ట్ వ్యాధిని తట్టుకోగలిగే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. హెడ్ రైస్ రికవరీ 67 శాతంపైనే ఉంటుందని అధికారులు తెలిపారు. సాంబ మసూరి రకం (బీపీటి-5204) పంట కాలపరిమితి నూటా నలభై ఐదు రోజుల నుండి నూటా యాభై రోజులు ఉంటుందని, ఇది ఎగుమతులకు అనుకూలంగా ఉంటుందన్నారు. కేఎన్ఎం (1638) పంట కాలపరిమితి నూటా ఇరవై ఐదు రోజుల నుండి నూటా ముప్పై రోజులు ఉంటుందన్నారు. వ్యాధులను తట్టుకొనగలిగే శక్తి ఈ రకం పంటకు ఉంటుందన్నారు. హెచ్ఎంటీ సోన పంట కాలపరిమితి నోటా ముప్పై ఐదు రోజుల నుండి నూటా నలభై ఐదు రోజులు ఉంటుందని, సూపర్ ఫైన్ రకం తెల్లని గింజతో అద్భుతమైన రుచి కలిగి ఉంటుందన్నారు. మార్కెట్‌లో ఈ రకం ధాన్యానికి మంచి డిమాండ్ ఉందన్నారు. జైశ్రీరాం రకం పంట కాలపరిమితి నూటా ఇరవై ఐదు నుంచి నూటా ముప్పై రోజుల కాలపరిమితి తో ఉండి అధిక దిగుబడినిస్తుందని, వర్షాకాలం, యాసంగి సీజన్లో సాగుకు అనుకూలంగా ఉంటుందన్నారు.



వీజీఎల్-44 పంట కాలవ్యవధి నూటా ముప్పై నుండి నూటా నలభై రోజులు ఉంటుందని, స్థిరమైన దిగుబడి, అన్నిరకాల నేలలకు అనుకూలంగా ఉంటుందన్నారు. కేఎన్ఎం (7715) పంటకాలపరిమితి నూటా ఇరవై ఐదు నుండి నూటా ముప్పై రోజుల వరకు ఉండే సూపర్ ఫైన్ రకం ధాన్యంకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, సాగులోనూ స్థిరత్వం ఉంటుందన్నారు. తక్కువ నీటితో వరి సాగు చేయడానికి నేరుగా విత్తుకునే వేద పద్ధతి లేదా డ్రమ్ సీడర్ సహాయంతో వరి సాగు చేసినట్లయితే సుమారు ఏడు నుంచి ఎనిమిది తడులు తగ్గించవచ్చని, దాదాపు ఇరవై శాతం నీటి వినియోగాన్ని తగ్గించవచ్చన్నారు. అంతేకాకుండా పంట కూడా వారం రోజులు ముందుగానే చేతికి అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి, రమేష్ , ఏఈఓ నాగార్జున, ఏఎంసీ డైరెక్టర్ బిక్షపతి గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నారాయణరెడ్డి, తొగుట రైతు వేదికలో వ్యవసాయ అధికారి మోహన్ , ఏఈఓ రవళి, వెంకట్రావుపేట్ రైతువేదికలో ఏఈఓ నలిన్ మరియు రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి

● కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి - నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
● ఏన్సాన్‌పల్లి సాంఘిక సంక్షేమ హాస్టల్ ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట అర్బన్, జూన్ 23 (ప్రజాజ్యోతి):-**
సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం అందించాలని మొక్కుబడిగా వంటలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి పరిధిలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వంట గది లో వంట చేస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అన్నం, బీట్రూట్, పప్పు, సాంబార్ ల



నాణ్యతను పరీక్షిస్తూ ప్రతి వంటకం రుచికరంగా వండాలని వంట విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని వంట సిబ్బందిని హెచ్చరించారు. వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్టాక్ రిజిస్టర్ చెక్ చేస్తూ కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థుల హాజరు ప్రకారం వంట సరుకులు, కూరగాయలు ప్రామాణిక ప్రకారం తీసుకొని వంటలు రుచికరంగా వండి విద్యార్థులకు అందించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు.



## వాహనదారులకు ఇబ్బంది కలిగించవద్దు

**– కొత్తూరు అండర్ పాస్ ను పరిశీలించిన ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి**
**– హాజరైన డిసిపి శిరీష రాఘవేందర్,ఏసీపీ లక్ష్మీనారాయణ**





**కొత్తూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి) :** వర్షాకాలంలో అండర్ పాస్‌లో నీరు నిల్వకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సూచించారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో అండర్ పాస్‌ను ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి,డిసిపి శిరీష రాఘవేందర్, ఏసీపీ లక్ష్మీనారాయణ, సిఐలు నరసయ్య, శంకరయ్య తో కలిసి పరిశీలించి నేషనల్ హైవే అడ్వైజర్ భాను ప్రకాష్ కు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ.. వర్షాకాల దృష్ట్యా వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అండర్పాస్ లో నీరు నిలవకుండా శాశ్వత చర్యలు తీసుకుంటామని కమిషనర్ తరుణ్ జోషి చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సత్యశిలారెడ్డి,పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రేమ ఉంటే రాజకీయాలు కాదు, వారి సమస్యలపై పోరాడాలి

**– తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**



**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు పుస్తకాలు అందలేదనే కారణంతో ఏబీవీపీ మంగళవారం బంద్‌కు పిలుపునివ్వడం విచారకరమని తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ అన్నారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన నీట్ పేపర్ లీక్ ఘటనపై ఎందుకు నోరు మెదపలేదని అన్నారు. విద్యార్థులు ఆందోళనకు గురైనప్పుడు ఎన్‌టిఏ వైఫల్యాల వల్ల వారి కలలు చిద్రమైనప్పుడు ఏబీవీపీ నాయకులు ఎక్కడ ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఎందుకు ఎన్ టి ఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేయలేదు? ఎందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని నరేంద్ర మోదీని ప్రశ్నించలేదని అన్నారు. తెలంగాణ ఎన్ఎస్‌యుఐ తరఫున మేము స్పష్టంగా చెబుతున్నాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తూ, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తోందని, విద్యార్థుల సంక్షేమం, విద్యాభివృద్ధే మా ప్రధాన లక్ష్యం అని తెలిపారు. ఏబీవీపీ నాయకులు నిజంగా విద్యార్థుల పక్షాన ఉంటే, ప్రతి సంవత్సరం జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీలపై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని, అనవసర రాజకీయ డ్రామాలకు బదులుగా విద్యార్థుల హక్కుల కోసం కలిసి పోరాడాలని, విద్యార్థుల ప్రయోజనాల కోసం ఎన్ ఎస్ యు ఐ ఎప్పటికీ ముందుంటుందని అన్నారు.

## తిమ్మాపూర్‌లో రైతు విత్తన మేళా

**– హాజరైన ప్రజా ప్రతినిధులు**





**కొత్తూర్ జూన్ 23 (ప్రజా జ్యోతి) :** కొత్తూరు మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో గల రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి గోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం విత్తన మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు, మండల వ్యవసాయ అధికారి గోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ.. రైతులు అధిక దిగుబడులు ఇచ్చే పంట రకాలను ఎంపిక చేసుకోవాలని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా రైతులకు వరి సన్న రకాలైన =చీ=-15048 (తెలంగాణ సోనా), ఖచీవీ-1638, ఎమీ సోనా, ఔ+టా-44, ఖచీవీ-7715, ధీూ-5204 తదితర విత్తనాలతో పాటు మొక్కజొన్న, జొన్న, పప్పు ధాన్యాలు, నూనె గింజలు, కూరగాయల విత్తనాలు, నానో యూరియా, నానో డీఏపీ ఎరువులను ప్రదర్శించారు. ఎమ్మెల్యేలు , ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం విధంగా జూన్ 23 నుండి 30 వరకు రైతు వేదికల ద్వారా విత్తనాల పంపిణీ చేపడుతోందని తెలిపారు.రైతులు, వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకొని అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకొని ప్రభుత్వ కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తగూడ సర్పంచ్ బోకుల శ్రీరాములు, నాయకులు మల్లారెడ్డి, మైసగళ్ల రమేష్, గోనెల ఆంజనేయులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమీన, నిఖిల్, డీలర్లు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు

## శ్యాం ప్రసాద్ ముఖర్జీ జీవితం యువతకు ఆదర్శం

**– బిజెపి మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**
**– చేవెళ్లలో బీజేపీ ఆధ్వర్యంలో ముఖర్జీ వర్ధంతి వేడుకలు**



**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి) :** దేశ సమైక్యత, జాతీయ సమగ్రత కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి అన్నారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.. దేశ ఐక్యత కోసం ముఖర్జీ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. “ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదు” అనే సిద్ధాంతంతో దేశ సమగ్రత కోసం ఆయన ఉద్యమించారని తెలిపారు. జాతీయవాదం, దేశభక్తి, సేవాభావంతో ఆయన చూపిన మార్గం ఎప్పటికీ గుర్తుండిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కుంచం శ్రీనివాస్, శర్వలింగం, జై శంకర్, చీర శ్రీనివాస్, కరికే సత్యనారాయణ, బిజెపి మున్సిపల్ ప్రధాన కార్యదర్శి పత్తి సత్యనారాయణ, మున్సిపల్ ఉపాధ్యక్షుడు పిసరి శ్రీకాంత్ రెడ్డి, శివకుమార్ గౌడ్, కార్యదర్శి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, కరికే మహేందర్, అభిషేకర్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, యాదయ్య ఆగ వెంకటేష్, సంజీవరెడ్డి, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌లో జరిగే ఎల్‌హెచ్‌పీఎస్ 30వ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలి

- కుల్కచర్లలో ‘చలో కొడంగల్’ పోస్టర్ ఆవిష్కరణ
- భారీ సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపు



**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి) :** లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రంలో మండల ప్రధాన కార్యదర్శి రవీలాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిధులుగా లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్.హెచ్.పి.ఎస్ ) రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ నాయక్, ప్రధనకార్యదర్శి గోవింద్ నాయక్ సూర్య నాయక్ జిల్లా అధ్యక్షులు పాల్గొని ‘చలో కొడంగల్’ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయక్ మాట్లాడుతూ, జూలై 1న కొడంగల్‌లోని బంజారా భవనంలో నిర్వహించే 30వ ఆవిర్భావ దినోత్సవ మహాసభకు లంబాడీ జాతికి చెందిన ప్రజలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. “మా తండాల్లో మా రాజ్యం -- మేమెంత మందిమో మాకు అంత వాటా” అనే నినాదంతో జాతి హక్కులు, ఆత్మగౌరవం, రాజ్యాధికార సాధన కోసం ఎల్‌హెచ్‌పీఎస్ 29 ఏళ్లుగా పోరాటం సాగిస్తోందని తెలిపారు. ఉద్యమ ఫలితంగా వేలాది తండాలు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు కావడం, లంబాడీ జాతి సమస్యలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో చర్చకు రావడం, రిజర్వేషన్ల పెంపు వంటి విజయాలు సాధించామని పేర్కొన్నారు. ఎస్‌టీల సాగులో ఉన్న లావణి, సీలింగ్, పోడు భూములకు పూర్తి హక్కులతో పట్టాలు ఇవ్వడం, ఎస్‌టీ రిజర్వేషన్లను 14 శాతానికి పెంచడం, గోర్బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చడం వంటి ప్రధాన డిమాండ్ల సాధన కోసం మహాసభ వేదికగా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గణేష్ నాయక్, గోపాల్ నాయక్, రమేశ్ నాయక్, శ్రీనివాస్ నాయక్, అంకుష్ నాయక్, అమూల్ నాయక్, దశరాత్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ రూరల్ సిఐ, డీస్పీ కార్యాలయాలను తనిఖీ చేసిన ఎస్పీ







- కార్యాలయ రికార్డులు కేసుల నమోదు ప్రక్రియలో నిర్లక్ష్యం చేయొద్దు
- గ్రామీణ ప్రాంతాలకు పోలీస్ సేవలను విస్తరిస్తాం
- ప్రజలతో సన్నిహిత సంబంధాన్ని పెంచుతాం
- వార్షిక తనిఖీలో భాగంగానే రూరల్ సీఐ, తాండూర్ డిఎస్పి కార్యాలయాల తనిఖీ
- వెల్లడించిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా

**తాండూరు జూన్ 23 ప్రజా జ్యోతి :** గ్రామీణ ప్రాంతాలల్లో ని గిరిజన తండాల ప్రజలతో సన్నిహిత సంబంధం పెంచుకునేలా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా వెల్లడించారు. మంగళవారం రోజు తాండూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీకి వచ్చిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా కు రూరల్ పోలీస్ లు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయంలోని పలు రికార్డులను తనిఖీ చేసిన ఎస్పీ కేసులో నమోదు, వంటికి కిలకమైన ఫైళ్లను పరిశీలించిన ఎస్పీ పలు సూచనలు చేశారు. తాండూరు సబ్-డివిజన్ కార్యాలయంలో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు,పలు కేసులకు సంబంధించిన ఫైళ్లు, పరిపాలనా పత్రాలు, స్టేషన్ వారీ రిజిస్టర్లు, ఇతర అధికారిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించామని చెప్పారు. రికార్డులను మరింత సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఇదివరకు పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిని సమీక్షించి, దర్యాప్తులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ వార్షిక తనిఖీలలో భాగంగానే తాండూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంతో పాటు తాండూర్ డీఎస్పీ కార్యాలయాలను తనిఖీ చేయడం జరిగిందని ఎస్పీ వివరించారు. స్టేషన్ ప్రాంగణంలో నీ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేయడంతో పాటు పోలీసు అధికారులను అభినందించారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది క్రమశిక్షణతో, చక్కటి టర్నౌట్‌తో విధులు నిర్వహిస్తున్నందుకు అభినందించారు. పోలీసు శాఖ ప్రతిష్టను పెంపొందించే విధంగా వృత్తి నైపుణ్యం, క్రమశిక్షణ కల్గి ఉండి ప్రజాసేవా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయడానికి అమలు చేస్తున్న వి.పి.ఓ (విలేజ్ పోలీస్ ఆఫీసర్) వ్యవస్థను మరింత ప్రభావవంతంగా రూపొందించనున్నట్లు ఎస్పీ ప్రకటించారు. గ్రామ స్థాయిలో సమాచార సేకరణ, నేర నియంత్రణ, ప్రజా సమస్యల పరిష్కారం పోలీసులు -ప్రజల మధ్య సమన్వయాన్ని పెంపొందించడంలో వి.పి.ఓ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అదేవిధంగా “సురక్ష మిత్ర” కార్యక్రమం ద్వారా ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాల నిర్మూలన, మహిళలు చిన్నారుల రక్షణపై మరింతగా నమ్మకాన్ని పెంచాలన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండేలా ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలపై కార్యచరణా రూపొందించాలన్నారు. నిత్యం ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, చట్ట పరిధిలో త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసుల సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని, ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, తాండూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఎస్‌ఐలు వినోద్, విఠల్ రెడ్డి ప్రశాంత్ వర్ధన్, విఠల్, ఏ ఎస్సైలు హెడ్ కానిస్టేబుల్స్,సిబ్బంది ఉన్నారు.

## తాండూర్ జిల్లా ఆస్పత్రిని తరలించే కుట్రలు చేస్తే సహించం





- జిల్లా ఆసుపత్రి సేవలు మరింతగా విస్తరించాలి
- రికార్డుల నమోదును పునరుద్ధరించాలి
- వైద్య సిబ్బందిని నియమించడంతోపాటు నిధులు కేటాయించాలి
- బిజెపి నాయకుల డిమాండ్

**తాండూరు జూన్ 23 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని నిర్వేదం చేసే కుట్రలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజు తాండూర్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి, మాత శిశు కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ తాండూరు సబ్ డివిజన్ పరిధిలో వేలాది మంది కార్మికులకు గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న తాండూర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అస్తిత్వాన్ని కోల్పోయే దిశగా ఏదైతే నిర్ణయం తీసుకున్నారు వాటి నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా ప్రాంతంలోని కోడంగల్ లో కొనసాగుతున్న మెడికల్ కళాశాలకు సంబందించిన వివరాలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఓపి రసీదులో ఎందుకు వస్తుందని ప్రశ్నించారు. ఇదంతా కూడా తాండూరు జిల్లా ఆసుపత్రిని తరలించే కుట్రలో భాగమేనని ఆందోళన వ్యక్తం చేశారు. పేరు మార్చే విధంగా ఇక్కడ ఉన్నటువంటి వైద్యులను నర్సులను అందర్నీ కూడా బదిలీ చేస్తూ వైద్య కళాశాల సిబ్బందిని నియమిస్తూ జనన మరణాల పైన కూడా కొడంగల్ మెడికల్ కళాశాల పేరు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.

తాండూరు పుర ప్రముఖులు, ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అందరు కలిసి తాండూరులో మెడికల్ కళాశాల కొనసాగేలా ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. వేల సంఖ్యలో కార్మికులు ఉన్న ఈ ప్రాంతంలోని వైద్య కళాశాల కొనసాగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాండూరు జిల్లా ఆసుపత్రిని మార్చి విధంగా కుట్రలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్ మున్సిపల్ కౌన్సిలర్ అంతారం కిరణ్ కుమార్, సీనియర్ నాయకులు మోత్కుపల్లి చంద్రశేఖర్, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు దోమ కృష్ణ,చిదిరి ప్రకాష్, ప్రహ్లాద్, జాదవ్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు బండారు శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ప్రభాకర్ గౌడ్, బబ్లు, సాయిలు, రాజు, భీమేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## సుల్తాన్ పల్లి - కెబి దొడ్డి మధ్య బ్రిడ్జి నిర్మాణం జరిగేది ఎప్పుడు

- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- వర్షం పడితే రెండు గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- రేషన్ బియ్యం, పెన్షన్,స్కూల్ ఏ అవసరం ఉన్న కెబి దొడ్డి నుండి సుల్తాన్ పల్లికి రావాల్సిందే
- సుల్తాన్ పల్లి- కెబి దొడ్డి మధ్య బ్రిడ్జి నిర్మాణాన్ని మంజూరు చేయాలి
- సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్





**రాజేంద్రనగర్, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కేబీ దొడ్డి గ్రామ ప్రజల కష్టాలు వర్ణనతీతంగా మారాయి. ఎన్నో సంవత్సరాలు గడిచిపోతున్న సుల్తాన్ పల్లి కెబి దొడ్డి గ్రామాల మధ్య ఉన్న ఎన్టేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం జరగకపోవడంతో ప్రజలు ఎన్నో కష్టాలు పడుతున్నారు. వర్షం పడితే చాలు వాగు ఉధృతి పెరిగి రోడ్డుపై నుండి పారడంతో పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్న ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు కాలేదన్నారు. కెబి దొడ్డి గ్రామంలో ఉన్న ప్రజలు రేషన్ బియ్యం తీసుకోవాలన్న, పిల్లలు స్కూల్కు వెళ్లాలన్న, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు పెన్షన్ తీసుకోవాలనుకున్న గ్రామపంచాయతీలో ఏ అవసరం ఉన్న ఈ వాగు దాటి సుల్తాన్ పల్లి గ్రామానికి రావాల్సి ఉంటుంది. సుల్తాన్ పల్లి గ్రామానికి సంబంధించిన రైతుల భూములు సైతం వాగు దాటాకే ఉంటాయి వ్యవసాయం చేయాలన్న పంట కోయాలన్న వాగు దాటి పోవాల్సి వస్తుంది కానీ వర్షం పడితే మాత్రం పండించిన పంట సైతం వర్షన్నిటిలో మునిగి పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే విద్యార్థులు స్కూలు రావడానికి కనీసం వారం రోజులపాటు పడుతుంది వర్షపు నీరు తగ్గాకే స్కూల్ కు రావాల్సి ఉంటుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు తక్షణమే స్పందించి సుల్తాన్ పల్లి కెబి దొడ్డి మధ్య నిర్మాణం చేయాలని కోరుతున్నారు. సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ సుల్తాన్ పల్లి గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కేబీ దొడ్డి గ్రామానికి వెళ్లడానికి ఎన్టేరు వాగు దాటి వెళ్లాల్సి ఉంటుందని, కెబి దొడ్డి గ్రామానికే కాకుండా అక్కడి నుండి అమ్డాపూర్ మీదుగా మొయినాబాద్ మండల కేంద్రానికి కూడా ఈ రోడ్డు వెళుతుందన్నారు. ఆ వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎన్నోసార్లు అధికారులకు చెప్పడం జరిగిందన్నారు.గతంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో సుల్తాన్ పల్లి గ్రామం నుండి కేబి దొడ్డి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయడం జరిగిందని బ్రిడ్జి పనులు మాత్రమే జరగాల్సి ఉందన్నారు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో బ్రిడ్జి నిర్మాణానికి ఫంక్షన్ అయింది కానీ ప్రభుత్వ మారడంతో క్యాన్సల్ అయింది అన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కూడా కోరడం జరిగిందని, ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా చూస్తానని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారని తెలిపారు.

## అనంత రెడ్డి కాలనీలో తీరిన లోవోల్టేజ్ సమస్య



**పరిగి, జూన్ 23 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలోని అనంత రెడ్డి కాలనీలో కొన్ని రోజులుగా ఉన్న లోవోల్టేజ్ సమస్య పరిష్కారమైంది. కాలనీవాసుల ఫిర్యాదుతో స్పందించిన విద్యుత్ అధికారులు అక్కడ నూతన ట్రాన్సఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. మంగళవారం పరిగి ఏఈ హరికృష్ణ దీనిని ప్రారంభించారు. సమస్యను వేగంగా పరిష్కరించినందుకు ఏఈ హరికృష్ణ, లైన్మెన్ జలీల్ ఖాన్, ఫోర్మన్ కరీం, లైన్ ఇన్స్పెక్టర్ సామద్, గణేష్ నాయక్, విద్యుత్ సిబ్బందికి కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సాయికుమార్ మృతి కేసులో న్యాయం చేయాలి

**ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి**



**చేవెళ్ల జూన్ 23(ప్రజా జ్యోతి) :** మసీదుబండకు చెందిన కొడిచర్ల సాయికుమార్ మృతి కేసులో న్యాయబద్ధమైన విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బత్తి వెంకటయ్యను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత నెల 17న జరిగిన సాయికుమార్ మృతి ఘటనపై పలు అనుమానాలు ఉన్నాయని, కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి నిజానిజాలు వెలికితీయాలని కమిషన్ చైర్మన్‌ను కోరినట్లు తెలిపారు. కనకమామిడిలోని ఫామ్‌హౌస్‌ను పరిశీలించి, ఘటనకు సంబంధించిన అన్ని కోణాల్లో విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఫామ్‌హౌస్‌లో సీసీటీవీ లేకపోవడం, సాయి కుమార్‌తో వెళ్లిన స్నేహితులు అందుబాటులో లేకపోవడం, ఫామ్‌హౌస్ యజమాని పరారీలో ఉండటం వంటి అంశాలు అనుమానాలకు తావిస్తున్నాయని పేర్కొన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎక్స్‌గ్రేషియా అందించాలని కోరారు.

## మాటల్లో కాదు.. చేతల్లో చూపించారు

**– అక్కివేణిగూడ టు రెడ్డిపాలెం కమాన్ వరకు రూ.8 కోట్లతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం**
**– సిసి రోడ్డు పనులను గ్రామస్తులతో కలిసి పరిశీలించిన మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్**
**– ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్**



**కొత్తూర్ జూన్ 23 (ప్రజాజ్యోతి) :** మాటల్లో కాదు.. చేతల్లో చేసి చూపిస్తారు మా ఎమ్మెల్యే శంకరన్న అని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ అన్నారు. మంగళవారం కొత్తూరు మున్సిపాలిటీలో అక్కివేణి గూడ టు రెడ్డిపాలెం కమాన్ వరకు రూ.8 కోట్ల రూపాయలతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్ గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్ అన్న తోనే నియోజకవర్గంలో అభివృద్ధిని అని ఆయన అన్నారు. నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పీర్లగూడెం మహేష్ గౌడ్, అక్కివేని గూడ రాజు, యాదయ్య, డాక్టర్ ప్రకాష్, దేవయ్య, సురేష్, రమేష్, బండారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిముక్కల పద్మారావు అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారం

**కుటుంబ సభ్యులను పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**కూకట్ పల్లి, జూన్ 23 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ఉద్యమకారుడు గొట్టిముక్కల పద్మారావు ఇటీవల మరణించిన నేపథ్యంలో కూకట్‌పల్లిలోని వారి నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించాడు. పద్మారావు చిత్రపటానికి కేటీఆర్‌తో పాటు ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, వివేకానంద, ఎమ్మెల్సీలు నవీన్ రావు, శంభీపూర్ రాజు పూలమాల వేసి నివాళులర్పించారు. గొట్టిముక్కల పద్మారావు అకాల మృతి పట్ల వారు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పద్మారావు కుటుంబ సభ్యులను ఓదార్చిన కేటీఆర్ పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.

# కరీంనగర్ లో స్టార్ హెల్త్ ఉచిత వైద్య సేవల కేంద్రం ప్రారంభం

172 రోజుల్లో 3,600 మందికి సేవలు, వైద్యం పరీక్షలు, మందులు పూర్తిగా ఉచితం.

స్టార్ హెల్త్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బిజినెస్ హెడ్ కేబీబీ శ్రీనివాస్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభం.

కరీంనగర్ టౌన్ జూన్ 23 (ప్రజాజ్యోతి ) ఆరోగ్య బీమా రంగంలో అగ్రగామిగా ఉన్న స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ సుభాష్‌నగర్‌లో



ఏర్పాటు చేసిన 'ఆరోగ్య సేవా కేంద్రం ప్లస్'ను మంగళవారం రోజున, అధికారికంగా ప్రారంభించింది. సంస్థ ఆంధ్రప్రదేశ్–తెలంగాణ వ్యాపార విభాగాధిపతి కేబీబీ శ్రీనివాస్ ఈ కేంద్రాన్ని ప్రారంభించగా, జోనల్ మేనేజర్ కుమార్ గోపు, ప్రాంతీయ మేనేజర్ జీ. సురేష్ తదితరులు హాజరయ్యారు.పిరమల్ స్వాస్థ్య సంస్థ భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఈ కేంద్రంలో అనుభవ జ్ఞులైన ఎంబీబీఎస్ వైద్యుల సేవలు, ప్రయోగశాల పరీక్షలు, మందుల పంపిణీ పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ప్రారంభమైనప్పటి నుంచి 172 పనిదినాల్లో 3,600 మందికిపైగా రోగులకు సేవలు అందించగా, రోజుకు సగటున 50 మందికి పైగా చికిత్స పొందుతున్నారు.ఈ కేంద్రంలో పూర్తి రక్తపరీక్ష, రక్తంలో చక్కెర స్థాయి, హీమోగ్లోబిన్, సీఆర్‌పీ, ఈసీజీ తదితర పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నారు. అలాగే సాధారణ జ్వరాలు, మధుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అవసర మైన మందులను కూడా ఉచితంగా అందిస్తున్నారు. అర్హులైన వారికి న్యుమోకాకల్ టీకా, నోటి ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు కూడా నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా కేబీబీ శ్రీనివాస్ మాట్లాడుతూ, మధుమేహం, రక్తపోటు వంటి అంటురాని వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు నిర్ధారణ, నివారణ వైద్య సేవలు అత్యంత అవసరమని తెలిపారు. ప్రజలపై ఆర్థిక భారం లేకుండా నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణలో ఖమ్మం, మహబూబ్‌నగర్,




నిజామాబాద్, కరీంనగర్‌లలో నాలుగు ఆరోగ్య సేవా కేంద్రాలు నిర్వహిస్తున్న స్టార్ హెల్త్, దేశవ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాల్లో 32 కేంద్రాల ద్వారా వేలాది మందికి సేవలు అందిస్తోంది.సుభాష్‌నగర్‌లోని రోహన్ ఆసుపత్రి పక్కన ఉన్న ఈ కేంద్రం సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని అపాయింట్‌మెంట్‌లు, వివరాల కోసం 9247573114 నంబర్‌ను సంప్రదించ వచ్చని హాస్పిటల్ నిర్వాహకులు కోరారు.

# ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించేందుకు సహకరించాలి.

- సర్ కార్యక్రమంలో కరీంనగర్ ఆదర్శంగా నిలవాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,జూన్ 23 (ప్రజాజ్యోతి ) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి, పకడ్బందీగా, పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్ర తినిధులు, అధికారులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కోరారు. సర్ కార్యక్రమం అమలులో కరీంనగర్ జిల్లా రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆమె అన్నారు. మంగళవారం రాత్రి రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 25 నుంచి జూలై 24 వరకు బీఎల్‌వోలు ఇంటింటి సందర్శన చేపట్టి ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించి అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి చేయాలని సూచించారు.జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణ, జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం చేపట్టి అక్టోబర్ 1, 2026న తుది ఓటరు జాబితా ప్రచురించ నున్నట్లు వెల్లడించారు.బీఎల్‌వోలు ఇంటింటి సర్వే



సందర్భంగా ప్రతి ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారాలు అందజేస్తారని, ఫారం అందని వారు లేదా పొరపాటున జాబితాలో చేరని అర్హులైన ఓటర్లను గుర్తించి నమోదు చేయించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. బీఎల్‌వోలు, బీఎల్ఏ సూపర్వైజర్లు, ప్రత్యేక అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలో పనిచేస్తా రని తెలిపారు. బి ఎల్ వో లు బి ఎల్ ఏ లకు పూర్తిస్థాయిలో సర్ కార్యక్రమం పై అవగాహన పెంపొందిస్తామని పేర్కొన్నారు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారమే సర్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఎలాంటి అపోహలకు తావులేదని స్పష్టం చేశారు. అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా, అనర్హులు జాబితాలో చేరకుండా చర్యలు తీసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజాప్రతి నిధులు, ఎన్‌ఎస్ఎస్, ఎన్సీసీ వాలంటీర్ల సహకారాన్ని కూడా వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. ఓటర్ల మార్పులు, చేర్పుల కోసం ఫారం–8, కొత్త ఓటర్ల నమోదు కోసం ఫారం–6 వినియోగించాలని సూచించారు. సర్ కార్యక్రమంపై గ్రామాలు, పట్టణాల్లో




విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. సర్ కార్యక్రమంపై మాస్టర్ ట్రైనర్ సంపత్ పూర్తిస్థాయిలో రాజకీయ పార్టీల నేతలకు అవగాహన కల్పించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ డిఆర్‌ఓ స్వామి ఆర్డీవోలు షర్మిల, జలకుమారికాంగ్రెస్ నేత సిరాజ్ హుస్సేన్ బీఆర్ఎస్ నేత సత్తినేని శ్రీనివాస్ బిజెపి నేత నాంపల్లి శ్రీనివాస్ ఎంఐఎం నాయకులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అబ్బాస్ షమీ, కార్పొరేటర్ మజీద్ హుస్సేన్ సిపిఎం కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి టిడిపి నేత ఎర్రవెల్లి రవీందర్ బీఎస్పీ నేత సిరిసిల్ల అంజయ్య తోపాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాట్నేపల్లి రైతు వేదికలో విత్తన మేళా ప్రారంభం

రైతులు నాణ్యమైన విత్తనాలతో పాటు శాస్త్రీయ సూచనలు పాటించాలి

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, జూన్ 23: (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం కాట్నేపల్లి రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణారావు ప్రారంభించారు. తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, తగినంత వర్షపాతం నమోదైన తర్వాతే విత్తనాలు విత్తాలని రైతులకు సూచించారు. ఎంపిక, ఎరువుల వినియోగం, పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించారు. రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని అధికారులు





ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.
ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరి సన్న రకాల విత్తనాలు జూన్ 23 నుంచి 30 వరకు అన్ని రైతు వేదికల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు ధృవీకరించిన, నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేసి సాగు చేయాలని సూచించారు. శాస్త్రవేత్తలు, వాతావరణ నిపుణుల హెచ్చరికల ప్రకారం ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న రకాల వరి సాగు చేసిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని కోరారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ఎరువుల కొరతపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. పంటల దిగుబడి పెంపు, ఖర్చుల తగ్గింపుకు నానో ఎరువులను విస్తృతంగా వినియోగించాలని సూచించారు.
వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విత్తనాల తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అన్నయ్య గౌడ్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాశ్‌రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు, వ్యవసాయ అధికారి పైడితల్లి, మండల ఏఈవోలు రాజు, పద్మ, అనుష, రవితేజ, ఆనంద్‌రావు, విత్తన లైసెన్స్ కలిగిన డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు. రైతులు పెద్ద సంఖ్యలో హాజరై విత్తనాలు, సాగు పద్ధతులపై వివరాలు తెలుసు కున్నారు.

## బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో బలిదాన్ దివాస్

వేములవాడ,జూన్,23:ప్రజాజ్యోతి. శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివాస్ వేడుకలు బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు ఈ సందర్భంగా పట్టణఅధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ 1951 లో భారత దేశంలో మొదటి హిందూ రాజకీయ పార్టీగా భారతీయ జన సంగ్ స్థాపించి భారతదేశ ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన గొప్ప మహానుభావుడు వారి రాజకీయ జీవితం జైల్లోనే తుది శ్వాస విడవడం ఆరోజును బలిదాన్ దివాస్గా భారతీయ జనతా పార్టీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు ప్రతాప రామకృష్ణ గారు మాట్లాడుతూ ఒకే దేశం ఒకే పార్టీ అనే నినాదంతో 1901 జన్మించిన వారు 53 ఏళ్లు సుదీర్ఘమైన జీవితంలో భారతీయ జనతా పార్టీకి ఎన్నో విధాల సేవలు అందించారని వారి ఆశయాలకు అనుకూలంగా ఇప్పటికీ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అవతరించిందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్ రాష్ట్ర నాయకులు రేగుల రాజు కోల కృష్ణస్వామి జిల్లా నాయకులు రేగుల మల్లికార్జున్ కౌన్సిలర్స్



వంగల శ్రీను కండ్లేపు ముత్యం మైలారం శ్రీనివాస్ నాయకులు పిన్నింటి హనుమాన్లు బోనాల శివ మామిళ్ల లక్ష్మీరాజ్యం బిల్లా కృష్ణ కటకం శ్రీనివాస్ జవ్వజి శేఖర్ అన్నం నరసయ్య కుమ్మరి నరేష్ చిక్కుడు మల్లేశం రఘుపతి సగ్గు రాహుల్ పోతారం సాయి రంజిత్ రెడ్డి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనీ వారికి శ్రద్ధాంజలి ఘటించారూ



## నాగారం ప్రైమరీ పాఠశాలలో అక్షరాభ్యాసం

కొనరావుపేట, జూన్.23(ప్రజాజ్యోతి) కోనరావుపేట మండలం నాగారం ప్రాథమిక పాఠశాలలో ని చిన్నారులకు మరియు అంగన్వాడి పిల్లలకు అన్న ప్రసన్న తో పాటు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. అలాగే ఐసిడిఎస్ సూపర్వైజర్ కనకమ్మ, మాట్లాడుతూ. చిన్నారుల శారీరక మరియు మానసికి ఎదుగుద లకు పోషకాహారం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాల నాగభూషణం, ఉప సర్పంచ్ కీర్తన, వార్డు సభ్యులు,అంగ న్వాడి టీచర్ తీగల అంజలి, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయురాలు, ఆయా, పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

## టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 75 ట్రాక్టర్ల అక్రమ ఇసుక పట్టివేత

కరీంనగర్ క్రైం,జూన్ 23,ప్రజాజ్యోతి: కొత్తపల్లి మండలంలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించి మూడు అక్రమ ఇసుక డంపులను సీజ్ చేశారు. బావుపేట గ్రామ పరిధిలో గుర్తించిన ఈ డంపుల్లో మొత్తం 75 ట్రాక్టర్ల లోడ్ల ఇసుక ఉన్నట్లు అధికారులు తెలిపారు.అలాగే అక్రమంగా ఇసుక



రవాణా చేస్తున్న ఒక ట్రాక్టర్‌ను కూడా పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు.అక్రమ ఇసుక తవ్వకాలు, నిల్వలు, రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు.నిబంధనలు ఉల్లంఘించే వారిపై మైనింగ్ చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## పేద కుటుంబ అడబిడ్డ వివాహానికి 10000 వేల రూపాయల టేక్ మంచాలను అందజేసిన బెంద్రం.తిరుపతిరెడ్డి

ఇల్లంతకుంట జూన్ 23(ప్రజజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల వల్లంపట్ల గ్రామంలో పెద కుటుంబం బండారి.రాములు – శ్రీ|| శ్రీ|| మల్లవ్వ గారి పుత్రిక దీప్తి (శ్రీజ ) – శేఖర్ గార్ల వివాహానికి 10000 పది వేల రూపాయల టేక్ మంచాలను అందజేసిన బి టి అర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బేంద్రం తిరుపతిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇల్లంతకుంట మండలంలోని పేద కుటుంబలా కుమార్తెల పెండ్లీలకు ఎల్లపుడు కళ్యాణ కానుకలు సహాయాలు నా వంతుగా అందిస్తూనేవుంటా



మన్నారు. గ్రామాలలో యువకులు , సేవా ప్రతినిధులు సమాచారమాం దించలన్నారు. ఈ సహాయ పుణ్య సేవా శుభ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ నేరేళ్ల.విజయ్ , బోయిని.రంజిత్ , కర్ల.లక్ష్మణ్ , కర్ల.తిరు పతి , కట్ట.నరసింహ రెడ్డి , కర్ల.అరుణ్ పండుగు.బాబు దూది.శ్రీనివాస్ , బొంగోని. శ్రీను , రాజయ్య తదితరులు నూతన వధువును ఆశీర్వదించి నారు.

## కొండగట్టు అంజన్న సేవలో ప్రభుత్వవిప్

వేములవాడ,జూన్,23:ప్రజాజ్యోతి. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం రోజున కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు
ధర్మానికి ప్రతీకగా, భక్తికి నిలువెత్తు రూపంగా,అచంచలమైన సేవాభావా నికి ఆదర్శంగా నిలిచిన ఆంజనేయ స్వామి వారి కృప రాష్ట్ర ప్రజలంద



రిపై ఉండాలని ప్రార్థించారు..ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి, రైతాంగానికి సమృద్ధి కలగాలని స్వామివారిని వేడుకున్నారు హనుమంతుని భక్తి, బలం, నిస్వార్థ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రజాసేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చాలి

కోనరావుపేట, జూన్.23(ప్రజాజ్యోతి) కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ అన్నారు. మంగళవారం రోజున కొనరావుపేట మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ. విద్యుత్ సమస్యలతో రైతుల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం స్పందించి రైతులకు 24 గంటల విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. అలాగే కొనరావుపేట మండలంలో ఇటీవలే వెలుగులోకి వచ్చిన మూడు వడ్ల లారీల కుంభకోణంపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవా లని కోరారు. ధాన్యం విక్రయించిన రైతులకు లారీల ట్రక్ షీట్లు అందక పోవడంతో రైతుల ఖాతాలో డబ్బులు జమ కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రైతులకు బకాయిలు వెంటనే చెల్లించే




విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. వడగళ్ల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ఇప్పటివరకు నష్టపరిహారం చెల్లించలేదని అన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. వీటిపై కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనియెడల పెద్ద ఎత్తున భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి జలంధర్, ఉపాధ్యక్షులు చింతల పరశురాములు, కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాస్, కోశాధికారి వేల్పుల తిరుపతి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, సోషల్ మీడియా కన్వీనర్ లంబ వేణు, సీనియర్ నాయకులు జింక వెంకటి, మోత్కు మోహన్, కదర్ల వికాస్, బూత్ అధ్యక్షులు దూర శంకర్, పిల్లి వెంకటేష్, చౌటపల్లి వెంకన్న, మల్లబోయిని విజయ్, సాగర్ల శ్రీనివాస్, బుర్ర ఆంజనేయులు గౌడ్, వెలిశాల శేఖర్ ,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో రైతులకు విత్తనాల పంపిణీ

గంభీరావుపేట జూన్ 23 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ ఆదేశాల మేరకు గంభీరవుపేట మండల కేంద్రంలోని మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రోజున విత్తన మేళా మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ మేళాలో ప్రభుత్వం సూచించిన 7 సన్న రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని. రైతులు తమకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను ఒకే



చోట కొనుగోలు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది అని తెలిపారు. ఇట్టి రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విత్తన మేళాలో పాల్గొని తమకు కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకోవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ – నర్సగౌడ్, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, వార్డు సభ్యులు దేవరాజు, రాజనర్సు మండల డీలర్లు,రైతులు వెంకటి, సత్యంరెడ్డి, ప్రవీణ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్త పాఠశాలల బంద్ విజయవంతం ఏ బి వి పి

రాష్ట్ర నాయకుడు అక్కేం నాగరాజు

ఇల్లంతకుంట జూన్ 23 (ప్రజజ్యోతి) ఏ బీ వి పి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంగళవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలు ఏ బి వి పి ఆధ్వర్యంలో బంధు నిర్వహించారు ఈ సందర్భంగా అక్కేం నాగరాజు మాట్లాడుతూ 27,000 ల ప్రభుత్వ స్కూళ్లలో 23,000 ల స్కూళ్లను మూసివేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటనను వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో విచ్చలవిడి ఫీజుల దోపిడిని అరికట్టి, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ళలో 25% సీట్లను పేద విద్యార్థులకు కేటాయించే విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. ఖాళీగా ఉన్న MEO, DEO పోస్టులతో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫామ్స్ వెంటనే అందించాలి గురుకుల పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలి. ఫుడ్ పాయిజన్ కి తావులేకుండా విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ స్కూళ్ళలో "బ్రేక్ ఫాస్ట్" స్కీమ్ తక్షణమే అమలు చేయాలి ప్రైవేట్ స్కూల్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడుస్తున్న బుక్స్, యూనిఫామ్స్ విక్రయాలను నిషేధించాలి. ఈ కార్యక్రమం లో మంద వంశీ, పర్శరాములు, అజయ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు శిక్షణా తరగతులు ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హెచ్ 2843 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ ను కలిసి జర్నలిస్టులకు శిక్షణ తరగతులు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేయాలని, వినతి పత్రం ద్వారా కలెక్టర్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు



మాట్లాడుతూ, ప్రస్తుతం జర్నలిజం ప్రాథమిక సూత్రాలు మారుతున్న టెక్నాలజీ మరియు నైతిక విలువలు చుట్టూ ఉంటుంది.కాబట్టి జర్నలిస్టులకు అత్యంత ముఖ్యమైన ఆయుధం నిజ సత్యాలు నిర్ధారణ సోషల్ మీడియా యుగంలో ఒక వార్త నిజమో కాదో తెల్చుకోవడం, ఎంత ముఖ్యమో చెప్పాలి. వార్తలను ఒకే కోణంలో కాకుండా నాణానికి రెండువైపులా ఏ విధంగా చూడగలుగుతామొ బాధ్యతను గుర్తు చేయాలి, అదే సమయంలో మూలాధారాల గోప్య సమాచారం ఇచ్చే నమ్మకమైన వ్యక్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంటుంది. ఈ డిజిటల్ యుగంలో కొత్త సవాళ్లు ఇప్పుడు ప్రింట్, టీవీ కంటే డిజిటల్ మీడియా వేగంగా దూసుకుపోతుంది, కాబట్టి కొత్తతరం జర్నలిస్టులు వీటిపై పట్టు సాధించాలి. కావున ప్రభుత్వం తరపున కేవలం ఒక స్మార్ట్ ఫోన్ తోటే నాణ్యమైన వార్తలు ఇంటర్వ్యూలు వీడియోలు ఎలా రికార్డ్ చేయాలో,శిక్షణ తరగతుల ద్వారా నేర్పించాలి. కాబట్టి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడకం వార్తల విశ్లేషణకు రీసెర్చ్ కు ఏ.ఐ టూల్స్ ని ఎలా వాడాలి, అలాగే ఫేక్ న్యూస్ ను ఎలా గుర్తించాలో,చెప్పే విధంగా డేటా జర్నలిజం పెద్ద డేటా గణాంకాలను చదివి,వాటి వెనక ఉన్న అసలు కథను ప్రజలకు అర్థమయ్యే విధంగా గ్రాఫిక్స్ రూపంలో కూడా ఎలా వివరించాలో, శిక్షణా తరగతులు ద్వారా అవగాహన కల్పించాలని,ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వేములకొండ రమేష్, ఉపాధ్యక్షులు కందరబోయిన నాగ కృష్ణ ,మామిడాల వీరబాబు,టీబీజేఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శి వందనపు సామ్రాట్ గుప్తా,కాసోజు శ్రీధర్, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు అమరబోయిన ఉపేందర్,వీడియో గ్రాఫర్ అసోసియేషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి కరుణాకర్ సుదగాని,టిడబ్ల్యూజేఎఫ్ నగర అధ్యక్షులు గంటేల కుమార్, టీబీజేఏ నగర అధ్యక్షులు ఎలుగోటి వెంకట్,సహాయ కార్యదర్శి చిన్నంశెట్టి రాంబాబు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంతోటి శ్రీనివాస్, కప్పల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి రామ్మోహన్‌తో రాష్ట్ర మంత్రుల భేటీ

మొదటిపేజీ తరువాయి..

గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టాలని కేంద్రమంత్రికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున విజ్ఞప్తి చేశారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదన చేసిన వెంటనే స్పందించి.. ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరఫున ఫీజిబులిటీ సర్వే చేసినందుకు రామ్మోహన్ నాయుడికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఫీజిబులిటీ సర్వేలో ప్రతిపాదిత స్థలం ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదన చేసినట్లు చెప్పారు. అక్కడ త్వరగా ఫీజిబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రికి తుమ్మల విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.



# ప్రజల విశ్వాసమే నా బలం..

### డబ్బులతో రాజకీయాలు చేయలేదు.. ప్రజల మద్దతుతోనే గెలిచా..

### కేటీఆర్, పోచంపల్లిపై ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి విమర్శలు..

పరకాల, జూన్ 24,(ప్రజా జ్యోతి): బీఆర్ఎస్ పార్టీ తన ఉనికిని కాపాడుకోవాలంటే గత పాలనలో చేసిన తప్పులను అంగీకరించి ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు తీర్పు ఇచ్చినా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఇంకా వాస్తవాలు అర్థం కాలేదని విమర్శించారు. బీఎల్‌ఏ శిక్షణ కార్యక్రమాల కంటే కాంగ్రెస్ పార్టీ, నాయకులను విమర్శించడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకుల విమర్శలు, ఆరోపణలు తమ పాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకేనని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ పాత్రను గుర్తు చేస్తూ, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టిన సమయంలో బీఆర్ఎస్ నాయకత్వం ఎక్కడ ఉందో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. రైతులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.16 వేల కోట్ల రూపాయల మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని, ఆ పాలనలో కొందరు



నాయకులే లబ్ది పొందారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అప్పుల భారం మోస్తూనే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందన్నారు.

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఫామ్‌హౌస్ రైడ్ వ్యవహారంపై వచ్చిన ఆరోపణలకు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలపై కూడా స్పష్టత ఇవ్వాలని కోరారు. ఎంపీ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను వ్యక్తిగత నిధులతో నిర్మించినట్లుగా ప్రచారం చేయడం సరైంది కాదన్నారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదని, ప్రస్తుతం తాము మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల మద్దతుతోనే తాను రాజకీయాల్లో విజయం సాధించానని, డబ్బులతో రాజకీయాలు చేయలేదన్నారు. పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు.

పరకాల నియోజకవర్గంలో రౌడీయిజానికి తావు లేదని, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా పాలన కొనసాగిస్తానని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన పనులకు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా చెల్లించలేదని, తాను ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన తర్వాతే వాటి చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రజలు వాస్తవాలను గుర్తిస్తున్నారని, బీఆర్ఎస్ నాయకుల ఆరోపణలు విశ్వసనీయత కోల్పోయాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై బీఎల్‌ఏలకు అవగాహన, శిక్షణ శిబిరం

### ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం : మంత్రి దామోదర్ రాజనర్సింహ

అందోలు, జూన్ 23, (ప్రజాజ్యోతి): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ – సర్) ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించి, అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేందుకు బూత్ లెవెల్ ఏజెంట్లు (బిఎల్ఎ) లు బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంగుపేట చౌరస్తాలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించిన అందోల్ నియోజకవర్గ బీఎల్‌ఏల అవగాహన, శిక్షణ శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా




పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ హాజరై బూత్ స్థాయి నాయకులకు, ఏజెంట్లకు మార్గనిర్దేశం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా వెలుపల ఉండకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ



మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడికి ఆ హక్కు అందేలా చూడటం అందరి బాధ్యత అని అన్నారు. కొత్తగా అర్హత పొందిన యువత, మహిళలు, వలస వెళ్లి తిరిగి వచ్చిన వారు, ఇతర అర్హులైన వ్యక్తుల పేర్లు ఓటర్ల జాబితాలో నమోదు అయ్యేలా బీఎల్‌ఏలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. అలాగే జాబితాలోని తప్పులు, డూప్లికేట్ నమోదులు, మరణించిన వారి పేర్ల తొలగింపు, చిరునామా మార్పులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఉద్దేశం ఓటర్ల జాబితాను మరింత ఖచ్చితమైనదిగా, పారదర్శకమైనదిగా రూపొందించడమేనని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, ఎన్నికల సంఘం చేపట్టే కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. బూత్ స్థాయి కార్యకర్తలు ప్రజలతో నేరుగా మమేకమై ఓటర్ల నమోదు, సవరణల ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటర్ల జాబితా సక్రమ నిర్వహణ కీలకమని అన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి పొరపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ షెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, బూత్ లెవెల్ ఏజెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించాలి..



మొదటిపేజీ తరువాయి..

తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ, రైతుల ప్రయోజనాల పరిరక్షణ, దేశీయ వంటనూనెల ఉత్పత్తి పెంపుపై విస్తృతంగా చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్-ఆయిల్ పామ్ లక్ష్యాలను అత్యంత సమర్థవంతంగా అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల వివరించారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరించగా, 70 వేల మందికిపైగా రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారని తెలిపారు. రాబోయే మూడేళ్లలో ఈ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు పెంచే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. భారత్ ప్రస్తుతం వంటనూనెల అవసరాల్లో దాదాపు 60 శాతానికి పైగా దిగుమతులపైనే ఆధారపడుతోందని, ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్రం ప్రవేశపెట్టిన ఔఓఇక్ష-క్షఖ కార్యక్రమం దేశ ఆర్థిక వ్యవస్థకు, రైతాంగానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అయితే ఇటీవల క్రూడ్ పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 44 శాతం నుంచి 16 శాతానికి తగ్గించడం వల్ల దేశీయ ఆయిల్ పామ్ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దిగుమతి సుంకం తగ్గింపుతో విదేశాల నుంచి చౌక ధరలకు పామాయిల్ దిగుమతులు పెరిగి దేశీయ మార్కెట్లో ధరలు పడిపోతున్నాయని, దీనివల్ల ఆయిల్ పామ్ రైతులు ఉత్పత్తి చేస్తున్న ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లకు గిట్టుబాటు ధర లభించడం లేదని వివరించారు. దీర్ఘకాలిక పంట అయిన ఆయిల్ పామ్ సాగుకు రైతులు భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ధరల అనిశ్చితి రైతుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. దిగుమతి సుంకాన్ని తిరిగి 44 శాతానికి పెంచడం ద్వారా దేశీయ ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కల్పించడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం నిర్దేశిరచిన ఆత్మనిర్భర్ భారత్, ఎడిబుల్ ఆయిల్ స్వయం సమృద్ధి లక్ష్యాలు కూడా సాధ్యమవుతాయని మంత్రులు పేర్కొన్నారు. అలాగే ఆయిల్ పామ్ రైతులకు కనీస గ్యారంటీ ధర విధానాన్ని అమలు చేసే అంశాన్ని కూడా కేంద్రం పరిశీలించాలని కోరారు. తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆయిల్ పామ్ రైతుల భవిష్యత్తు దృష్ట్యా దిగుమతి సుంకాన్ని పునరుద్ధరించి రైతులకు భరోసా కల్పించాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని మంత్రులు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలిసిన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రాలు సమర్పించారు. రాష్ట్రంలో ఈ ఏడాది వానాకాలం వ్యవసాయ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో డి.ఎ.పి, యూరియా ఎరువుల అవసరం గణనీయంగా పెరిగిందని, కేంద్రం కేటాయించిన కోటాకు మరియు వాస్తవ సరఫరాకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని వెంటనే పూడ్చి, రాష్ట్రానికి పూర్తి స్థాయిలో ఎరువులు అందించాలని కోరారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఎరువుల సరఫరాను నిరంతరాయంగా కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పప్పుధాన్యాలు, నూనెగింజల కొనుగోళ్లపై ప్రస్తుతం అమలులో ఉన్న 25 శాతం పరిమితి రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నదని పేర్కొన్నారు.

# చర్చలు ఫలప్రదం

మొదటిపేజీ తరువాయి..

ఇవ్వనుంది. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రో ఫేజ్-1ను ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకుంటున్న నేపథ్యంలో.. దానికి సంబంధించిన అప్పులు, ఈక్విటీ విలువ రుణ సేకరణపై రోడ్ మ్యాప్ తయారు చేస్తుంది.

ఫేజ్-2 కింద ప్రతిపాదించిన కారిడార్ల నిర్మాణ వ్యయం ఎంత అవుతుంది? నిధుల కోసం ఏయే అంతర్జాతీయ రుణ సంస్థలను ఎంచుకోవాలి? అనే అంశాలపై నివేదిక అందిస్తుంది. ఈ కన్సల్టెంట్ సంస్థ ఇచ్చే నివేదిక ఆధారంగానే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా తదుపరి అడుగులు వేస్తాయి. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో ఒక ప్రత్యేక సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో కేందప్రభుత్వ ప్రతినిధితో పాటు తెలంగాణ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి సమన్వయ సభ్యులుగా వ్యవహరిస్తారు. కేంద్ర నిబంధనల ప్రకారం డీపీఆర్ లలో మార్పులు చేస్తూ, పనుల అనుమతుల పక్రియను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. ఈ పరిణామంతో హైదరాబాద్ మెట్రో ఫేజ్-2 విస్తరణకు కేంద్ర ఆమోదం లభించడం సులభతరం కానుంది. ఇది హైదరాబాద్ నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చడమే కాక, భవిష్యత్తు ప్రజా రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిలవనుంది. కేంద్రమంత్రి ఖట్టర్ నివాసంలో దాదాపు 40 నిమిషాల పాటు సాగిన ఈ సమావేశంలో.. హైదరాబాద్ మెట్రో రైల్ విస్తరణపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తోంది. మెట్రో ప్రాజెక్టుకు అప్పులు, రెండో ఫేజ్‌కు అనుమతులు, నిధులు కావాలని సీఎం రేవంత్ కోరినట్లు సమాచారం. సమావేశంలో సీఎస్ రామకృష్ణ రావు, మెట్రో రైల్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ పాల్గొన్నారు. రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే ఉన్నారు. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపు తున్నారు. ఇప్పటికే ఢిల్లీలో ఉన్న మంత్రి శ్రీధర్ బాబు.. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను కలిశారు. అలాగే, తెలంగాణ మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు ఉదయం ఢిల్లీకి చేరుకున్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967